ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 16, మే 2026 16 పేజీలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ఊహించినట్లుగానే జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని రాజకీయ పక్షాలు, ప్రజలు చర్చించుకున్నారు. అనుకున్నట్లుగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మరోసారి భారం మోపింది. ఇప్పటికే పెరిగిన ధరలతో జీవనం అస్తవ్యస్తంగా తయారైన క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై మోయలేని భారాన్ని మోపింది. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా ధరలు పెరుగుతాయని యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి చర్చలు కొనసాగుతున్నాయి.

# పెట్రో.. మంట

- భగ్గుమన్న చమురు ధరలు
- భారమైన పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
- అన్నింటిపై పడనున్న ధరల ప్రభావం
- రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్న ధరలు
- ధరల పెంపుపై రాజకీయ పక్షాల పెదవి విరుపు
- ముందుగా ఊహించిందే జరిగిందంటూ విమర్శలు
- ఆందోళనలకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

ముందుగా గ్యాస్ ధరలను పెంచారు. గృహ సంబంధమైన గ్యాస్ ధరలతో పాటు వాణిజ్య పరమైన గ్యాస్ ధరలను కూడా విపరీతంగా పెంచడంతో తీవ్ర ప్రభావాన్ని చూపాయి. హోటల్స్ నిర్వహించలేక మూత పడ్డాయి. కొందరు హోటల్స్ నడుపుతున్నప్పటికీ భోజనాలు, వివిధ రకాల టిఫిన్స్ ధరలను పెంచి హోటల్స్ నడుపుతున్నారు. చాలా చోట్ల హోటల్స్ మూతపడిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. లీటరుకు మూడు రూపాయలు పెంచడంతో భారం పడిందని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, గ్యాస్ ధరల పెంపుతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న, ఆర్థిక భారంతో సతమతమవుతున్న ప్రజలపై మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్లు పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచి మరింత భారాన్ని మోపటం తో పాటు ప్రశాంతమైన




వివరాలు 2 లో..



2వ పేజీలో...

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే
# సత్తుపల్లి అగ్రస్థానం

- పేదవాడి కళ్ళలో ఆనందమే నిజమైన సేవ
- ఎమ్మెల్యే రాష్ట్రస్థాయి రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యేకి కితాబిచ్చిన మంత్రులు పొంగులేటి, శ్రీహరి

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త**
పది సంవత్సరాల నుంచి గూడు కోసంఎదురుచూస్తున్న పేదవాడి సొంతింటి కల సాకారం కావాలని కలలగన్న ఇందిరమ్మ పాలనలోనే అది సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానాన్నికైవసం చేసుకుంది.హైదరాబాద్‌లోని గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి క్రీడలో యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో వివరాలను వెల్లడించారు.సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్న



2వ పేజీలో...

# కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

- ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం
- కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కేసులు పెట్టే అవకాశం
- ఎన్ని కేసులు పెట్టిన భయపడం ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, తక్కెళ్లపల్లి రవీందర్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**
సామాన్య కార్యకర్తగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ నిర్మాణ ప్రక్రియను విజయవంతం చేసే దిశగా పనిచేస్తానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ నిర్మాణం బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు.. మళ్లీ అధికారంలోకి రావడం లక్షంగా కేసీఆర్ ను మళ్ళీ సీఎం చేయడమే లక్ష్యంగా విశ్రమించకుండా సమైక్యంగా పనిచేస్తామన్నారు. గతంలో జరిగిన అన్ని విషయాలను మర్చిపోయి ఒకటిగా పార్టీ అభివృద్ధి కోసం పని చేద్దామని అజయ్ పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కనుక

# 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



16 లో..

## పెట్రో మంట

మొదటి పేజీ తరువాయి..

జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు అమల్లోకి రావడంతో ఒక్కసారిగా వాహనదారులు, రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం అనుకున్న పని చేసిందని ఆరోపిస్తున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ధరలు పెంచకుండా నిలిపివేసి ఎన్నికల్లో లబ్ధి పొందిన అనంతరం ధరలు పెంచి ప్రజలకు అన్యాయం చేసిందని పలు రాజకీయ పక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ తదితర పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ధరల పెంపు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు అంటున్నారు. ముఖ్యంగా రవాణా రంగంపై ప్రభావం చూపడంతో బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదని అంటున్నారు. పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాలు ఉన్న నేపథ్యంలో చార్జీలు పెంచక తప్పదు. లేనిపక్షంలో మరింత నష్టపోయే ప్రమాదం ఉంటుంది. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దుక్కులు దున్నాలంటే రైతులు ట్రాక్టర్లను, యంత్రాలను ఉపయోగిస్తారు. ఈ క్రమంలో డీజిల్ అవసరం ఎంతగానో ఉంటుంది. పెట్టుబడి మరింత పెరుగుతుంది. వ్యవసాయ రంగంపై కూడా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఎరువుల తయారీ ఖర్చు కూడా పెరుగుతుంది. రవాణా ఖర్చు పెరగడంతో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. పాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు ఎప్పుడైతే పెరుగుతుందో ప్రతి వస్తువు ధర పెరగడంపై ప్రభావం చూపుతుంది. ఆటో, క్యాబ్ చార్జీలు కూడా పెరుగుతాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ ప్రకారము దేశంలో ప్రతి వందమందికి రోజుకు సగటున 10.4 లీటర్ల పెట్రోల్ ఖర్చు అవుతుంది. డీజిల్ విషయానికొస్తే 21 లీటర్లు అవుతుంది. ఒక్కొక్క రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ వినియోగము ఒక్కోరకంగా ఉంటుంది. హార్మోజ్ జలసందిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మందుతూనే ఉంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావము పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలతో పాటు ప్రతి ఒక్కరూ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. చమురు దిగుమతులు తగ్గిపోవడంతో ధరలు పెంచక తప్పడం లేదు. రూపాయి విలువ పతనమవుతుంది. ధరలు పెరగడంతో మంత్రుల కాన్వాయ్ తగ్గించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి తో సహా పలువురు మంత్రుల కాన్వాయ్ తగ్గించేందుకు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు కారణమయ్యాయి. ఈ ప్రభావం అన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు, మంత్రుల కాన్వాయ్ తగ్గింపు పై ప్రభావం చూపుతుంది. పొదుపు పాటించక తప్పదు. అవసరమైతే ప్రజలు ప్రయాణాలను తగ్గించుకోవాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హోం చేయాలి. ధరలు పెరగడంతో పలు కంపెనీలకు తిప్పలు తప్పడం లేదు. పెయింట్స్, సిమెంటు, కెమికల్స్, ఎయిర్ లైన్స్, లాజిస్టిక్స్ తదితర రంగాలు దెబ్బతింటాయి. కంపెనీల ఖర్చులు కూడా పెరుగుతాయి. విమానాల్లో వాడే జెట్ ఫ్యూయల్ క్రూడ్ ఆయిల్ నుంచి వస్తుంది. దీంతో విమాన టికెట్ల ధరలు పెరుగుతాయి. చమురు ధరల పెరుగుదల ఎయిర్ లైన్స్ పై కూడా పడుతుంది. నాలుగు సంవత్సరాలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకుండా ఉన్న ధరలతోనే కొనసాగిస్తున్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరగడం దేశానికి కావలసినంత చమురు సరఫరా కాకపోవడం ధరల పెరుగుదలకు కారణమైంది. ఈ ధరల పెరుగుదల అన్ని రంగాలపై ప్రభావం చూపుతున్నందున దేశవ్యాప్తంగా ప్రజలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు బగ్గుమంటున్నారు. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పెంచిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. చమురు సంస్థల నిర్వాహకులు ఇప్పటికే నష్టాల్లో కొనసాగిస్తున్నామని ఇక నష్టాలను భరించలేమని తేల్చి చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి కూర్చుంది. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం సామాన్యుల జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తుంది. ధరలు తగ్గించాలని రాజకీయ పక్షాలు వరుస ఆందోళనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి అగ్రస్థానం

మొదటి పేజీ తరువాయి..

స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషికి ఈ ఫలితం దక్కింది. రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గానికి ఈఅరుదైన గౌరవందక్కింది. సత్తుపల్లి నియోజకవర్గ ప్రగతి గణాంకాలు... నియోజకవర్గానికి మంజూరైన ఇళ్లు3,433 (98శాతం మంజూరు పూర్తి)

**ప్రారంభమైన పనులు పూర్తి 3,267 (93.3శాతం)**

పూర్తయిన ఇళ్లు 1,503

వెచ్చించిన నిధులు: ..99.93 కోట్లు

డబల్ బెడ్ రూమ్ ఇల్లు.... నియోజకవర్గంలో చేపట్టిన 1,229 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 1,160 ఇళ్లు పూర్తి కాగా, 95.72!! గృహ ప్రవేశాలు జరిగాయి.రాష్ట్రంలోనే సత్తుపల్లి ఆదర్శం....ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కృషి పట్టుదల వల్ల తెలంగాణ రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందనిఈ సందర్భంగా రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, క్రీడలో యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి లు ఎమ్మెల్యేని ప్రశంసించారు.ఎన్నో సంవత్సరాలుగా గూడు కోసం ఇబ్బందులు పడుకుంటూ దేరాలు వేసుకొని గుడారాల్లోకాలం వెళ్లదీస్తూ ఎదురు చూస్తు నేడు ఇందిరమ్మ పాలనలో సొంతంగా ఇల్లు నిర్మించుకున్నపేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే అదే భాగ్యం అని అంతకన్నా సేవ ఇంకేమి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ప్రభాతవార్తతో పంచుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేదలకు సొంత ఇంటికలనెరవేరుస్తున్నందుకు ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# కెసిఆర్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

అధికార పార్టీ నాయకులు కేసులు పెడతారని, రాబోయే రోజుల్లో మరిన్ని కేసులు పెట్టే అవకాశం ఉందని, అయినప్పటికీ అన్నిటిని తట్టుకొని నిలబడతామన్నారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని వారు చెప్పారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం



కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధపడుతున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ధీమాగా చెప్పారు.ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలుపెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ, పగడాల నాగరాజు,శీలంశెట్టి వీరభద్రం,బచ్చు విజయ్ కుమార్, బెల్లం వేణు,మంజుల, కృష్ణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక ఉద్యమాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**



ప్రజా వ్యతిరేక ఉద్యమాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎస్.కె మదార్ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో జరిగే సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని జి రాంజి పథకంగా పేరు మార్చారని క్రమేపి ఈ పథకాన్ని రద్దు చేయుటకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బండపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, యాకయ్య, మల్లయ్య, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారం అందుకున్న ప్రీతిక



**గార్ల,మే15,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదొవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాదించిన తోకల బిక్షం-రేణుకల కుమార్తె తోకల ప్రీతిక ప్రతిభా పురస్కారం అందుకోవడం అభినందనీయమని విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్, సొసైటి చైర్మన్ వద్దమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డిలు అన్నారు. రాష్ట్ర వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజార భవన్‌లో ఏర్పాటు చేసిన పదొవ తరగతి ప్రతిభా పురస్కారం కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించి ప్రతిభాపురస్కారంతో పాటు రూ.10వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ప్రీతిక పదొవ తరగతిలో 572మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని, గతేడాది తోకల గీతిక 575మార్కులు సాదించి ప్రతిభా పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అత్యుత్తమ మార్కులు సాదించి ప్రతిభా పురస్కారం అందుకోవడం పట్ల విశ్వశాంతి విద్యాలయ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**



రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఎస్సై కుశకుమార్‌లు అన్నారు. శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి రైతువేదికలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించిన సమయంలో కచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు. వ్యాపారస్తులు కచ్చితంగా రికార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. అనుమతి లేని హెచ్‌టి కాటన్ విత్తనాలు ఎవరు అమ్మకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో విత్తన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## రాగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖానాపురం, మే 15, ప్రభాతవార్త**



మండలంలోని రాగంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్, పిఏసిఎస్ ఖానాపురం చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శుక్రవారం ప్రారంభించారు. సీఈవో అంజనేయులు, రైతులు, సంఘ సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఓ ఎండి. తాజుద్దీన్ విజ్ఞప్తి

*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ విజ్ఞప్తిచేశారు. శుక్రవారం తల్లాడలో ఎరువుల



దుకాణాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా లైసెన్స్ దుకాణాల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాల ప్యాకెట్‌పై ఉన్న కంపెనీ పేరు వంగడపు పేరు, లాట్ నెంబరు, మొలక శాతం, గడువు తేది, ఉత్పత్తి తేది తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో కొందరు వ్యక్తులు సీల్ తీసి లూజుగా విత్తనాలు విక్రయించే అవకాశం ఉందని, ఇటువంటి లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దని కోరారు. రైతులు తమ ప్రాంతానికి, నేల రకానికి వాతావరణ పరిస్థితులకనుకూలమైన వంగడాలను మాత్రమే ఎంచుకోవాలని తెలిపారు. అధిక దిగుబడి పేరుతో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని, సోషల్ మీడియా ప్రచారాలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడు

### ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

### రూ. 6 లక్షల ఖర్చవుతుందని డాక్టర్ల అంచనా

### చిల్లిగవ్వ లేదని కుటుంబ సభ్యుల ఆవేదన

*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం కు చెందిన సంగసాని పార్థు ప్రాణాపాయ స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. వైద్యులు ఆరులక్షల రూపాయలు ఖర్చవుతుందని చెప్పగా తమ చేతిలో చిల్లిగవ్వ కూడా లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. మిత్రుల సహకారంతో రూ. 30 వేలు ఆర్థిక సహకారం చేశారని, ఖమ్మంలోని యలమర్తి ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతుండగా వారు హైద్రాబాద్‌కు తరలించమని కోరగా తమ వద్ద చిల్లిగవ్వ కూడా లేదని ఇప్పటికే రూ. 50 వేలు ఖర్చయిందని, కుటుంబ సభ్యులు జోడించి వేడుకుంటున్నారు. మెదడులో రక్తం గడ్డ కట్టడం వలన పరిస్థితి విషమించే అవకాశం ఉందని దాతలు తన కుమారుడు పార్థుపై దయ చూపి పెద్ద మనస్సుతో ఫోన్ పే లేదా గూగుల్ పే 83095 15263 కు చేసి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.



## మణుగూరు ఓసి 2 లో షావల్ దగ్ధం

*మణుగూరు, ప్రభాత వార్త, మే 15:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మణుగూరు ఓసి 2గని లో ఆకస్మికంగా పనిచేస్తున్న బ్రహ్మపుత్ర షావల్ దగ్ధం మైంది. ఈ ప్రమాదంలో షావల్ ఆపరేటర్ సురక్షి తంగా బయటపడ్డాడు. ప్రమాదం లో దగ్ధమైన షావల్ విలువ సుమారు రూ. 5 కోట్లు ఉండవచ్చని అంచనా. ఈ నెల 14న కూడ ఇదే గనిలో 100టన్నుల డంపర్ దగ్ధం మైనట్లు తెలిసింది. ఈ అగ్ని ప్రమాదాలకు కారణం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుకు తోడు యంత్రాలలోని హైడ్రాలిక్ ఆయిల్ లీక్ అవ్వడంతో అగ్ని ప్రమాదాలు జరిగి నట్లు పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు.



## జెన్‌కో కాలనీ ఎదురుగా రోడ్డు ప్రమాదం

### యువతికి తీవ్ర గాయాలు.

*పాల్వంచ టౌన్ , మే 15,ప్రభాత వార్త :*



పట్టణంలోని జెన్‌కో కాలనీ ఎదురుగా ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి తీవ్రంగా గాయపడింది.స్థానికుల వివరాల ప్రకారం కాలనీ లోపలి నుంచి ఒక కారు ప్రధాన రోడ్డుపైకి వస్తుండగా, కారు వెనుక బంపర్ స్కూటీపై వెళ్తున్న యువతిని తాకినట్లు తెలిపారు.దీంతో యువతి స్కూటీతో సహా కిందపడిపోయి తీవ్ర గాయాలకు గురైంది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువతిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

## నల్ల మందు,ఎండు గంజాయి పట్టివేత..

### ఇద్దరిపై కేసు నమోదు

*ఖమ్మం రూరల్ , ప్రభాత వార్త*

మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద గల కపిల్ భవన్ ఎదురుగా గల నిర్మానుష్య ప్రదేశంలో అక్రమంగా నల్లమందు(ఒపీఎం), గంజాయి వినియోగం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా నల్లమందు,ఎండు



గంజాయి స్వాధీనమైంది.ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ కు చెందిన రన్వీర్ సింగ్ వద్ద 7.6 గ్రాముల నల్లమందు 4.3 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది.స్పాట్లోనే డ్రగ్ నిర్వహించగా ఓపియం పాజిటివ్ గా నిర్ధారణ అయింది.అనంతరం అక్కడే ఉన్న గుర్రాలపాడు గ్రామానికి చెందిన ఎస్కే. కరీం పాషా అనే వ్యక్తి మత్తులో తులుతూ ఉండగా అతనికి కూడా టెస్ట్ నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది.డ్రగ్స్ సేవించిన ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జమాల్ షరీఫ్, వీరబాబు,ప్రసన్నకుమార్, సాయిరాం,రాజు తదితరులు పాల్గొన్నారు.ఏదైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 నెంబర్ కు సమాచారం అందించాలని సీఐ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్ట్ పందిరి వెంకటరెడ్డికి పరామర్శ...

*కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పందిరి వెంకటరెడ్డిని బీజేపీ నాయకులు శుక్రవారం పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా..బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల వెంకటరెడ్డి కాలుకు శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగావెంకటరెడ్డి ని కలసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. వారు త్వరగా కోలుకొని, వారి వృత్తిలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు మంద నవ్య, బద్దం వెంకట్ రెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.






## అక్రమ ఇసుక లారీ పట్టివేత

*దమ్మపేట రూరల్ మే 15 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని దమ్మపేట పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు.



ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాలను తెలియజేశారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని ముష్టి బండ గ్రామ శివారులో ఆంధ్ర ప్రాంతం కుక్కునూరు మండలం దాచారం ఇసుక ర్యాంపు నుండి బయలుదేరి అశ్వరావుపేట, మండల పరిధిలోని ముష్టిబండ మీదుగా ఇసుక లోడుతో వెళుతున్న టిప్పర్ ను, డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇసుక లోడ్ చేయించిన, రవాణా చేయించిన వ్యక్తులపై లారీ ఓనర్ పై దిగుమతి చేసుకునే వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక వ్యాపారం సాగిస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు

### ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు

### ఈ అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతులు అరెస్టు..

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి

*వైరా టౌన్ మే 15 (ప్రభాతవార్త)*

శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు.వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కానగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన నిందితులు:మనుయాల్ బోత్రా (22 సరౌాలు), రాబా కాలనీ, దొరగూడ పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.చిటికల సన్యాసినాయుడు (25 సరౌాలు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్.లక్ష్మణ్ కిలో (24 సరౌాలు), కమర్గూడ, బోడపొద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.పోలీసుల హెచ్చరిక: సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు."డ్రగ్స్‌కు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నాగరాజుకి ఘన సన్మానం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గం పహాడ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మందా నాగరాజును సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సబ్బం నాగేశ్వరరావు దొర, మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైన అనతి కాలంలోనే మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా 18 గ్రామ పంచాయతీలు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షణీయమని అన్నారు. తన గ్రామ పంచాయతీ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి తో పాటు 18 గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచులకు సంబంధించిన సమస్యలను తన సమస్యగా భావించి ముందుండి నడిపించే నాయకుడిగా ఎదగాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం యాదవ్, మల్సూర్ యాదవ్, సింగబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, భూక్య శ్రీను నాయక్, సోడే వంశీ దొర, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**- నామినేటెడ్ పాలక మండళ్ల నియామకాన్ని వ్యతిరేకించిన సీపీఐ, ఏఐకేఎస్**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏ ఐ కె ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి ఈ మేరకు దుమ్ముగూడెం మండల తహసీల్దార్కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారుసీపీఐ దుమ్ముగూడెం మండల సమితి మరియు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు రాస్తారోకోలు చేపడుతున్నట్లు తెలిపారురాష్ట్రంలోని 908 సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు ప్రతి సంఘంలో పాలక పార్టీకి చెందిన వ్యక్తులను అధ్యక్షులు, డైరెక్టర్లుగా నామినేట్ చేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపించారురాజ్యాంగంలోని ఆర్టికల్ 243జెడ్ హెచ్ ప్రకారం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నామినేషన్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకుడు కాకా వెంకటేశ్వరరావు నోముల రామిరెడ్డి ఆర్లగూడెం సర్పంచ్ పాయం వెంకటేష్ తూరుబాక. సర్పంచ్ అజ్మీర శైలజ అమరవాది శంకర్ సాగర్ పాయం ఎర్రయ్య కోర్స కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యావారోత్సవాలు




**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించిన విద్యా వారోత్సవాలు మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గ్రంథాలయ ఉత్సవం ఘనంగా నిర్వహించటం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు.శుక్రవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాహితీ సాంస్కృతిక కార్యక్రమం కళాశాల తెలుగు విభాగపు అధిపతి డాక్టర్ కపిల భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ముఖ్యఅతిథిగా భద్రాచల పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్, శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షులు శ్రీ పాకాల దుర్గాప్రసాద్ విచ్చేసి కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారని అన్నారు. కళాశాల ఎస్ బి జెడ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని సంజన కూచిపూడి నృత్యంతో అందరినీ అలరించిందని అలాగే బీ జెడ్ సి ఫస్ట్ ఇయర్ నందిని దేశభక్తి గీతం , కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుబ్బరాజు ఏకపాత్రాభినయంతో ఆహుతులను ఆనందపరిచారని అన్నారు.అనంతరం గ్రంథాలయ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం గ్రంథాలయం అధికారి జానీ పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేసిన అనంతరం విద్యార్థులకు మెమెంటోలు బహూకరించటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నండూరి రాంబాబు, కళాశాల అధ్యాపక అధ్యాప కేతర బృందం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- ఆహార భద్రత అధికారి శరత్**

**- భద్రాచలంలోని హోటళ్లు, బిర్యానీ పాయింట్లపై ఆకస్మిక తనిఖీలు**





**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలో పలువురు ఆహార ప్రియుల ద్వారా అందిన ఫిర్యాదు మేరకు పలు హోటళ్లు, బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, నిల్వ విధానాలు, లైసెన్సుల అంశాలను పరిశీలించినట్లు తెలిపారు .తనిఖీల సందర్భంగా కొన్ని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారం గడువులోగా లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే హోటల్ ప్రాంగణాలు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.పరిశుభ్రత లోపాలు గుర్తించిన హోటళ్లకు ఒక వారం గడువు ఇచ్చినట్లు, అనంతరం మళ్లీ తనిఖీలు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తామని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో భాగంగా అధికారులు 3 యాక్ట్ నమూనాలు, 9 సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపించినట్లు తెలిపారు. నివేదికలు వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని అన్నారు .ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.




## డిఎల్ఈడి కోర్సులో ప్రవేశం నిమిత్తం ధరఖాస్తుల ఆహ్వానం

**- ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2026-28 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక గిరిజన డి. ఎల్. ఈ డి కళాశాలలో తెలుగు మీడియం (12 బ్యాచ్) రెగ్యులర్ డి. ఎల్.ఇడి కోర్సులో ప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన అభ్యర్థుల నుండి నేరుగా దరఖాస్తులను ఈనెల 31 వరకు అందజేయవచ్చునని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తం 50 సీట్లు కలవని, కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన అభ్యర్థులై ఉండవలెనని, మే/జూన్ 2026 కానీ అంతకు ముందు కానీ ఇంటర్మీడియట్ పాసై కనీసం 45 శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత ఇంటర్మీడియట్ పరీక్షలో సాధించిన మెరిట్ ని బట్టి ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 01. తేదీ 04వ తేదీ ఆగష్టు 2014, నెంబర్ 63. తేదీ 28వ తేదీ అక్టోబర్ 2013, నెంబర్ 22. తేదీ 29వ తేదీ మే 2014 మరియు నెంబర్ 10. 12వ తేదీ ఏప్రిల్ 2017 ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని, ఏటూరు నాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటిడిఏ కార్యాలయంలలోను మరియు గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల భద్రాచలం నందు ప్రొస్పెక్టరేస్ మరియు దరఖాస్తులు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. దరఖాస్తు పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు తమ సొంత అడ్రస్ గల కవర్ (రు.10/ స్టాంపుతో)ను ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలంకు పంపి పొందవచ్చునని, దరఖాస్తు మరియు ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివి దరఖాస్తుని సక్రమంగా పూర్తి చేసి ఈ నెల 31 వ తారీకు వరకు సమర్పించాలని ఆయన కోరుతూ అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడునని అన్నారు.మరిన్ని వివరాలకు 9959575539, 8639084543, 8309972776 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## బక్రీద్ ఏర్పాట్లపై ఎస్పీకి కాంగ్రెస్ మైనార్టీ నాయకుల వినతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాబోయే బక్రీద్ (ఈద్‌ఉల్అజ్హా) పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కనీస వసతులు కల్పించాలని వారు కోరారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహిమూద్ ఖాన్ మాట్లాడుతూ మే 27న జరగనున్న బక్రీద్ పండుగను జిల్లాలోని మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, 23 మండలాల పరిధిలో ఉన్న అన్ని ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంలో భాగంగా నమాజ్ సమయాల్లో, రాత్రివేళల్లో అసాంఘిక శక్తులు ఎలాంటి అలజడులు సృష్టించకుండా ముందస్తుగా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. అలాగే ప్రార్థనా స్థలాల వద్ద పరిశుభ్రత, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు కల్పించేందుకు మున్సిపల్, పంచాయతీ అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. పండుగ రోజుల్లో ఖుర్బానీ జీవాల రవాణాకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని, బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జానీ, పట్టణ కాంగ్రెస్ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు కమర్, మహబూబ్ అలీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియాను సందర్శించిన ఐఆర్ టీఎస్ ఈడి వెంకన్న...

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జే వి ఆర్ ఓసీ, జేవిఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ని ఐఆర్టిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ )బి వెంకన్న సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తో శుక్రవారం సందర్శించారు. జేవిఆర్ఓసి లోని బొగ్గు క్వాలిటీ, రవాణాపై ఆరా తీసి, అనంతరం జేవిఆర్ సిహెచ్ పి లోని సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ సిస్టం కూడా ఏరియా అధికారులతో పాటు పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటీ వెంకటరమణ, ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, డిజియం (ఈ యం ) కె సోమశేఖర రావు , జే వి ఆర్ ఓ సి మేనేజర్ బి రాజేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల సమ్మె విజయవంతం

**- సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదు..**

**- ఏఐటీయూసీ వేము రాంబాబు**

**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కల్లూరు మండలంలో పలు గ్రామాలలో శుక్రవారం ఉపాధి కూలీల సమ్మె నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కల్లూరు మండలం పెద్ద కోరుకొండిలో ఉపాధి కూలీలు ఆందోళన నిర్వహించి, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వినయ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి కూలీల పొట్ట గొట్టేందుకు ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెట్టారని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు రెండు పూటలా ఐరిస్ ఫోటోలు కారణంగా కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దీని వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి సౌకర్యాలు కల్పించి 200 రోజులు పని కల్పించే రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారికి లక్ష రూపాయలు ఇవ్వాలని, మరణించిన వారికి పది లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించి జి .రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల, నాగమణి ,రాధమ్మ మంగమ్మ ,అలివేలు, వెంకమ్మ ,వెంకట్ నర్సమ్మ, అచ్చమ్మ ,అంజమ్మ, ఇందిరమ్మ, పాల్గొన్నారు.



# సహకార సంఘ సభ్యులకు విత్తనోత్పత్తిపై అవగాహన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 15:**

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులకు విత్తనోత్పత్తిపై కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సాయిరాంతండా గ్రామంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వావిద్యాలయం విడుదల చేసిన రకాలను ఎంచుకొని రైతులు పంటలను సాగు చేసుకోవాలని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వావిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం సాంకేతిక సహకారంతో వరి, కందిలో విత్తనోత్పత్తి చేపడుతున్న వివరాలను రైతులకు తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని పాండురంగారావు మాట్లాడుతూ రైతులు పోటీతత్తంతో మోతాదుకు మించి ఎరువులను వాడటం వలన భూసారం తగ్గిపోతుందని తెలిపారు. పచ్చిరొట్ట పైర్లు జీలుగ, జనుము, పిల్లిపెసర, పెసర, మినుము వంటి వాటిని సాగు చేసుకొని పచ్చిరొట్ట పైర్లుగా వాడుకోవాలని సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలను సాగు చేయడం వలన పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. రైతులు పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందటంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రజక కార్పోరేషన్ నియామకం పట్ల హర్షం

**జూలూరుపాడు ప్రభాతవార్త, మే 15:**

రజకులను గుర్తించి కార్పొరేషన్ ఛైర్మెన్, మహిళ కమిషన్ సభ్యురాలిగా చాకలి ఆడ బిడ్డను నియమించడం పట్ల రజక సంఘం జిల్లా నాయకులు ధర్మరాజుల వెంకట నారాయణ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ పదవుల్లో రజకుల సముచితమైన స్థానం కల్పించిందని అన్నారు. తెలంగాణ వాషర్మెన్(రజక) కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా దాసరిరాజు అజయ్ కుమార్, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలిగా చిట్యాల సీత ఐలమ్మను నియమించారని ఆన్నారు. చాకలి కులాన్ని దోబీగా మార్చటం, నామినేటెడ్ పదవులు కేటాయించటం కులానికి ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా ఉద్యమించిన మహిళ చాకలి ఐలమ్మ వారసురాలుగా చిట్యాల సీత ఐలమ్మను మహిళా కమిషన్ సభ్యురాలి పదవికి అర్హురాలని తెలిపారు. సీతమ్మ ఐలమ్మకు వారసురాలు కాదని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. శాసన మండలిలో రజక కులానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారని, ఒకరికి మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రజక సంఘం జిల్లా నాయకులు ముదిగొండ వెంకటప్పయ్య, కొండెం వీరభద్రం, శ్రీను, ముత్తయ్య, సత్యనారాయణ, నిమ్మటూరి రామయ్య, నిమ్మటూరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని హనుమ తండా గ్రామంలో శుక్రవారం జరిగిన గుగులోతు రాణియా కాంతి దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గుగులోతు రాణియా కాంతి దంపతులు మాట్లాడుతూ గతంలో మా ఇల్లు అద్వాన పరిస్థితిలో ఉండేది అని, కాంగ్రెస్ పాలనలో మా నాయకులు ధరవత్ మోహన్ నాయక్ మమ్ములని గుర్తించి మాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చైర్మన్ ని శాలువాలతో సత్కరించారు.. అదే విధంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ కి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల ప్రభుత్వంలో పేదలకు ఇల్లు కేటాయిస్తామని చెప్పి మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్క అర్హుడైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి వారి కళ్ళల్లో వారి జీవితాల్లో ఆనందాన్ని నింపిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, గ్రామ నాయకులు గుగులోతు గోబ్రియా, బానోతు బాలాజీ, ధరావత్ దేశ్యా తదితరులు పాల్గొన్నారు.

# వినోబానగర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ముమ్మర తనిఖీలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 15:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు వినోబానగర్ గ్రామం తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గత కొద్ది రోజులుగా ముమ్మర తనిఖీలు కొనసాగుతున్నాయి. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి పర్యవేక్షణలో సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ఆధ్వర్యంలో రాత్రింబవళ్లు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రవాణా సాగించే వాహనాలపై ఎటువంటి చర్యలు ఉండవని తెలిపారు. బక్రీద్ పండుగ సమయాల్లో పశువుల రవాణాపై ప్రత్యేక పోలీస్ నిఘా ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో సరైన ఆధారాలు లేకుండా పశువులను రవాణా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయం లేదా వ్యక్తిగత అవసరాలకు పశువులను తీసుకెళ్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. అయితే పత్రాలు లేకుండా పశువులను కసాయి ఖానాలకు తరలిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణాపై నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని ఉల్లంఘిస్తే వాహనాల సీజ్ తో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. చెక్ పోస్ట్ వద్ద సాయుధ పోలీసులు రాత్రి, పగలు సమయాల్లో సైతం తనిఖీలు

# ఘనంగా “లైబ్రరీ డే”..

**– ములకలపల్లి గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల సందడి**

ములకలపల్లి, మే 15 ప్రభాతవార్త : విద్యా వారోత్సవాల్లో భాగంగా ములకలపల్లి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో శుక్రవారం లైబ్రరీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకురాలు బి. వాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు ఆసక్తిగా పుస్తకాలను పరిశీలించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించగా, గ్రంథాలయాల ప్రాముఖ్యత, పఠనాసక్తి వంటి అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. గ్రంథాలయాన్ని నిరంతరం వినియోగిస్తూ పఠనంలో ప్రత్యేకత కనబరిచిన ఉత్తమ పాఠకులను ఈ సందర్భంగా అతిథులు



సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉప సర్పంచ్ శ్రీ లలిత రావు, ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లోని మహనీయుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయక గ్రంథాలను చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామ ప్రజలు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శనిగపాటి సీతారాములు, బండి కొమురయ్య, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: పొన్నం

**బోనకల్, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం బోనకల్ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కూలీల పొట్ట కొట్టే వి బి జి రాంజీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలి అని, పని దినాలను సంవత్సరానికి ..200 రోజులు పెంచాలని, కూలీలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తారీకు జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కూలీలను కోరారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరీ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు




తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, బోనకల్ గ్రామ కమిటీ కార్మికులు గద్దె రామారావు, మారుతి కృష్ణయ్య, గద్దె స్వాతి, రైతు సంఘం నాయకులు బిల్లా విశ్వనాథం, గడ్డికొప్పుల పుల్లయ్య, వ్యవసాయ కార్మికులు గుద్దేట గోపి, తిరుపతమ్మ, గంగుల నాగేశ్వరరావు, గద్దె పద్మ, గద్దె ఎలమంద, మోదుగు వెంకటేశ్వర్లు, నారపోగు సురేష్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేయాలి

**- భూసేకరణ అధికారి రాజేశ్వరికి వినతిపత్రం ఇచ్చిన రైతులు**

**మధిర మే 15 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వంగవీడు గ్రామ పరిధిలో వైరా ఏరు వద్ద నిర్మిస్తుజ్నవహర్ ఎత్తిపోతల పథకం పరిధిలో భూ సేకరణ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేయాలని రైతులు శుక్రవారం భూసేకరణ అధికారి రాజేశ్వరి కి వినతి పత్రాన్ని అందజేశారు. కృష్ణాపురం,వంగవీడు,నాగవరపాడు గ్రామాల రైతులు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆమెను కలిసి భూసేకరణకు సంబంధించి నెలకొన్న సమస్యలను రైతులకు ఇప్పటివరకు అందని పరిహారం విషయం, భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వేగవంతంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ అంశాలపై ఆమెకు వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని మీ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మరియు మధిర మండల రైతులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**- గ్రంథాలయ పుస్తక వారోత్సవాలలో అతిథులు**

**మధిర మే 15 ప్రభాతవార్త :**

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ను పొందవచ్చునని విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మిరియాల రమణ గుప్తా అన్నారు. విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ నాగలక్ష్మి ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, పుస్తకాలు మనిషికి మంచి మిత్రులని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు, యువత ఎక్కువగా ఉపయోగించుకోవాలని, జ్ఞానం సంపాదించేందుకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇలాంటి విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు వారి సృజనాత్మకతను



వెలికితీయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నకరికంటి రాజేశ్వరి, వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు వంగవీటి రాజశేఖర్, నకిరేకంటి గోవింద్, మాధవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నవశకం ఆధ్వర్యంలో సన్మానాలు

**మధిర మే15 ప్రభాతవార్త :**

వివిధ విభాగాల్లో పని చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నియోజకవర్గ పరిధిలోని పలువురిని నవ శకం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రిక్రియేషన్ కులపు కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవశకం ఫౌండర్ మేకల రమేష్, మధిర మండల అధ్యక్షులు కూరపాటి సురేష్, కాంగ్రెస్ పార్టీ



నాయకులు మిరియాల రమణగుప్త, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వనమా కిరణ్, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, శివాలయం చైర్మన్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, నకిరికంటి గోవిందు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ విధానంపై రైతుల ఆందోళన..

**- మంత్రుల జోక్యంతో సమస్య పరిష్కారం**

**ముదిగొండ ప్రభాతవార్త, మే 15:** ముదిగొండ మండల కేంద్రంలోని ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారిపై మొక్కజొన్న రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రాలలో ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి, ఇప్పటికే కొనుగోలు చేసి కట్టాలు వేసిన మొక్కజొన్న బస్తాలను వెంటనే తరలించాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఇబ్బందులు



పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రులు మార్కెట్ డీఎంకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మార్కెట్ డీఎం ఆందోళన చేస్తున్న రైతులతో ఫోన్‌లో మాట్లాడి ముదిగొండ, వనం వారి క్రిష్టాపురం, పమ్మి కొనుగోలు కేంద్రాల రైతులకు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు తమ ఆందోళనను విరమించారు.




## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగితే సహించం

- కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలి

- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**జూలూరుపాడు, ప్రఖతవార్త, మే 15:**



ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, తరుగు పేరుతో చేస్తున్న దోపిడీని నియంత్రించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జూలూరుపాడులో జరిగిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో క్వింటాకు ఐదు కిలోల తరుగు తీయడం రైతులను నిలువు దోపిడీ చేయడమేనని, దీనిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి కేంద్రాల వద్దకు వస్తే, తరుగు పేరుతో ఇష్టారాజ్యంగా కోత విధిస్తూ అన్నదాతలను మోసం చేయడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు కోత పెట్టిన ధాన్యం విలువను లెక్కకట్టి ఆ సొమ్మును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. తరుగుపేరుతో రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. సరిపడా టార్పాలిన్లు, గిడ్డంగి సౌకర్యం, తాగునీరు, నీడ కోసం కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపు సామాన్య ప్రజల నడ్డి విరిచే ప్రయత్నంగా కొనసాగిందని, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, మధు, రోశయ్య, కోటయ్య, వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, ముత్తయ్య, పాలెపు ప్రభాకర్, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్ ఉదారి నాగయ్య , చల్లగొండ్ల సతీష్ చీమకుర్తి సంతోష్, రామారావు పలువురు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ములకలపల్లి, మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాలల సంరక్షణపై శుక్రవారం మండల స్థాయి అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో బాలల భద్రత, విద్యా హక్కులు, సంక్షేమంపై పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గ్రామస్థులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామ సభల్లో బాలలను భాగస్వామ్యం చేయడం ద్వారా వారి సమస్యలను స్వయంగా వ్యక్తపరిచే అవకాశాలు కల్పించాలని తెలిపారు. పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రుల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. పిల్లలను పాఠశాలకు పంపడమే కాకుండా వారి చదువు, ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు రవి, పద్మ, సుజాత, సిస్టర్స్ ఉదయ, దీప్తి, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ, ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**- పర్సనల్ మేనేజర్‌ను కలిసిన బీసీ, ఓబీసీ నాయకులు**

**రుద్రంపూర్, మే 15 ప్రభాతవార్త:**

సింగరేణి బీసీ, ఓబీసీ కొత్తగూడెం ఏరియా అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య అధ్యక్షతన నూతనంగా పర్సనల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్. తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సకినాల సమ్మయ్య మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియాలో బీసీ, ఓబీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేలా నూతన పర్సనల్ మేనేజర్ తిరుపతి పనిచేయాలని ఆకాంక్షి ంచారు. ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా పారదర్శకత, కార్మికులతో సమన్వయం వంటి అంశాల్లో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అసోసియేషన్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం



మరియు ఉద్యోగుల మధ్య వారధిగా పనిచేస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అనంతరామయ్య, మురళి, సందబోయిన శ్రీనివాస్, మెంగని అశోక్, వల్లాల సాంబమూర్తి, పిల్లి భరత్, వాసంపల్లి రాహుల్, లగ్గాల అజయ్, వలబోజు రమేష్ కుమార్, దాసరి రవికాంత్, అమృత జనార్దన్ రావు, నాలె మల్లికార్జున్, నరసింహమూర్తి, వేల్పుల వినయ్, బింగి గోపాల్, బెజ్జంకి శ్రీనివాస్, కార్తీక్ చంద్ర యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లైబ్రరీ డే

**కొత్తగూడెం టౌన్, మే 15 ప్రభాతవార్త:**






విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షత వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీ నిర్వహించారు. ఖిమారుతున్న సమాజంలో గ్రంథాలయాల అభివృద్ధి వాటి ప్రయోజనాలుఖి అనే అంశంపై జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వ్యాసరచన వకృత్వ పోటీ నిర్వహించారు. అనంతరం పుస్తక ప్రదర్శన కార్యక్రమం, అంధుల పుస్తక లిపి, బ్రెయిన్ లిపి పుస్తకాలను కూడా ప్రదర్శించడం జరిగింది. గ్రంథాలయాల్లో పాఠకులను పెంచుట కోసం సభ్యత్వ నమోదు నిర్వర్తించబడినది ఉత్తమ పాఠకులకు సన్మానం చేయబడినది విద్యార్థులకు వివిధ అంశాలపైనిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థికి బహుమతి ఇచ్చి సన్మానించడం జరిగినది. ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకర బహుమతి కూడా ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంధాలయ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందున గ్రంథపాలకులని సన్మానించారు. గ్రంథా పాలకురాలు జి మణి మృదుల ఆఫీస్ ఇంచార్జి ఎం నవీన్ కుమార్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బి సన్నీ, విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం

**- ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్**

**చుంచుపల్లి, మే 15 ప్రభాతవార్త:**

గిరిజనులకు ఎన్నికలలో ఇచ్చిన , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలుకై ఏజెన్సీలో 100 శాతం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలనీ ప్రధాన డిమాండ్లతో ఈనెల 26న ఇందిరా పార్క్ వద్ద చేపట్టే మహా ధర్నా చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి న్యాయవాది, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ అన్నారు. స్థానిక బస్టాండ్ ఏరియాలో జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపెస్టో చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ ప్రశ్నించడానికి రండి ! తరలి రండి అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు 2023




ఆగస్టులో చేవెళ్ల ప్రజాగర్జన వేదికగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీల సంక్షేమం కోసం 12 ప్రధాన అంశాలతో కూడిన "ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్"ను ప్రకటించిందని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఈ డిక్లరేషన్‌ను వెల్లడించారని వెంటనే వాటిని అమలు చేయాలనీ కోరారు. ఈనెల 26వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నాకు లంబాడీలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కల ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్ ,మంగీలా నాయక్, బాలాజీ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

**పాల్వంచ టౌన్ ,మే 15,ప్రభాతవార్త :**

పాల్వంచ పట్టణంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ మధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి,ఒకటవ డివిజన్ కార్పొరేటర్ యస్ సుగుణ, జడ్‌పీహెచ్‌ఎస్ బొల్లోరుగూడెం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బి.భవాని శేఖర్, స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల మేధో వికాసానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి తరం విద్యార్థులు పఠనంపై ఆసక్తి పెంపొందించుకొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేక పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడంతో పాటు నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జడ్‌పీహెచ్‌ఎస్ బొల్లోరుగూడెంకు చెందిన సిహెచ్ హరిత 521 మార్కులు,స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థిని గుమ్మళ్ల జయలేఖ 568 మార్కులు,గంగుల ఈషితా శ్రీరెడ్డి 521 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉద్యోగార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పీఏసీఎస్‌లకు నామినేటెడ్ పాలక మండళ్లు అప్రజాస్వామికం

**- సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు**

**నిర్వహించాలి : ముత్యాల విశ్వనాథం**

**పాల్వంచ టౌన్,మే 15,ప్రభాతవార్త:**




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిలో పాలక మండళ్లను ఏర్పాటు చేయడం అప్రజాస్వామికమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం విమర్శించారు. సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.అనంతరం తహసిల్దార్ దారా ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ రాష్ట్రంలోని 908 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలక మండళ్ల నియామకం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పాలకపార్టీకి చెందిన వారిని అధ్యక్షులు,డైరెక్టర్లుగా నియమించాలనే ఉద్దేశంతో రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జెడ్ హెచ్ ప్రకారం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీని అరికట్టాలని,సీసీఐ కేంద్రాల్లో సరిపడా గన్నీ బస్తాలు అందుబాటులో ఉంచాలని,లారీల కొరత నివారించి రైతులకు రసీదులు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా,వీసంశెట్టి పూర్ణచంద్రరావు,ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వైయస్ గిరి,వాడే లక్షి ్మ,కొంగర అప్పారావు,వివిధ గ్రామాల సర్పంచులు,రైతు నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర లలితాదేవి మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం తెలిపారు

**పాల్వంచ టౌన్,మే 15,ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పాగళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత తాండ్ర నారాయణరావు సతీమణి తాండ్ర లలితాదేవి ఇటీవల మృతి చెందడంతో పలువురు నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.పాగళ్లపల్లి గ్రామంలోని వారి నివాసానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా కుమారులు తాండ్ర దిలీప్, ఎన్‌ఆర్ఐ,టీఎన్‌ఆర్ ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు,ములకలపల్లి సొసైటీ అధ్యక్షులు నడిపల్లి సునంద, అల్లుడు నడిపల్లి నవీన్‌లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గ్రంథాలయ జ్ఞానోత్సవం

ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) కళాశాల గ్రంథాలయంలో "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం" కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకీరుల్లా ప్రారంభించారు, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే గ్రంథాలయ ఆధునీకరణ పరిశుభ్రత, గ్రంథాలయ వినియోగాన్ని విస్తరించడం పై అవగాహన కల్పించడం అనే ముఖ్య ఉద్దేశ్యాలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ , కవి విమర్శకులు కళాశాల పూర్వ అధ్యాపకులు సీతారాం , కొండపల్లి శేషు ప్రసాద్, మోదుగు వేలాద్రి ,



ప్రసేన్ మీడియా మిత్రులు అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పుస్తక రచయితల సన్మానం, పుస్తక విరాళ కార్యక్రమం, ఉత్తమ పాఠకుల సత్కారం, పత్రికా విలేకరుల గ్రంథాలయ యాత్రతో పాటు గ్రంథాలయ పరిశుభ్రత, ఆధునీకరణ, బార్ కోడింగ్ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ ,పూర్వ అధ్యాపకులు కవి సీతారాం , బోటనీ అధ్యాపకురాలు సురేపల్లి ఇంద్రాణి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ , ఏ.ఎల్.ఎం శాస్త్రి సిహెచ్ శ్రీనివాస్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సునంద, కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ పి. విజయ్ కుమార్, లైబ్రరీ కమిటీ మెంబర్స్ డాక్టర్ బి వీరబ్రహ్మం, డాక్టర్ జి వీరన్న, కే రవికుమార్, కే మధు, డాక్టర్ కే కార్తీక్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ బి శ్రీనివాస్, డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పత్రికా విలేకరులు, లైబ్రరీ స్టాఫ్ మెంబర్స్ వెంకటలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు

ఖమ్మం టౌన్,మే 15,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాజకీయం లో ప్రజా ప్రతినిధిగా 40వసంతాలు పూర్తి చేసుకోగా అందులో 20వసంతాలు పూర్తి అయినా సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా, పట్టణ కెమిస్ట్,డ్రగ్గిస్ట్ సభ్యులు మంత్రి క్యాంప్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మోడీ దిష్టి బొమ్మను దగ్ధం

- పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

- ప్రజలపై భారం వేయడమే ప్రధమ కర్తవ్యంగా పెట్టుకొన్న మోడీ ప్రభుత్వం

ఖమ్మం టౌన్. ప్రభాతవార్త. మే 15:




కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై పెంచిన ధరలకు నిరసనగా శుక్రవారం ఖమ్మం టౌన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మని దగ్ధం చేశారు. ఖమ్మంలో భారీ సంఖ్యలో ర్యాలీగా తీసినారు. జనం ఓట్లు వేసి గెలిపిస్తే ఆ జనంపైనే ప్రతి రోజూ ధరలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి సిగ్గు వుండాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు ఎన్ ఎస్ పి రోడ్ పై పెంచిన పెట్రోల్ డీజిల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని నిస్సిగ్గుగా తాకట్టు పెట్టడం బిజెపి ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. దేశభక్తి పేరుతో దేశ సంపదను, దేశ ప్రభుత్వ రంగాలను, లాభాల్లో వున్న పరిశ్రమలను అమ్మాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం చేయడం పెద్ద దేశద్రోహం అని అన్నారు. ప్రతి రోజూ పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు వేయడమే ప్రధమ కర్తవ్యంగా మోడీ ప్రభుత్వం పని పెట్టుకుంది అని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు కాగానే భారాలు వేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వచ్చే నాటికి లీటరు ధర 60 రూపాయలు వుంది అని నేడు పెంచిన 3 రూపాయలు ధరతో ఖమ్మం నగరంలో ఒక లీటరు పెట్రోలు ధర 110 రూపాయలు పెరిగింది అని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో పెట్రోల్ ధర లీటరు 200 రూపాయలు పెంచే వరకు మోడీ నిద్ర పోదు అని ఎగతాళి చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే ప్రజలు సరియైన టైం లో బుద్ధి చెప్పటం ఖాయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, ఎస్.కె నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి మోహన్ రావు, ప్రవీణ్, రాజు, బండారు యాకయ్య, మెహరిన్నసా బేగం , జె వెంకన్న బాబు, సి హెచ్ భద్రం, కూరపాటి శ్రీనువాసురావు, బాగం అజితా, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఎన్నికలు తక్షణమే జరిపించాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహకార సంఘం ఎన్నికలు జరిపించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్యకు శుక్రవారం మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే సహకార సంఘం ఎన్నికలు జరిపించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామ్య కంగా పాలకవర్గాన్ని కొనసాగించాలని మంత్రివర్గ నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 13 మంది సభ్యుల పాలకమండలి సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవుల్లో నామినేటెడ్ చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు .తక్షణమే సహకార సంఘం ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సత్యం నాగేశ్వరరావు, దాసరి మల్సూర్, భూక్య శీను, సింగం బోయిన వెంకటేశ్వర్లు ,ఎట్టి బద్రు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

- భిక్షాటన చేసే వృద్ధురాలికి అంత్యక్రియలు

ఖమ్మం మే 15, ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ఏరియాలో భిక్షాటన చేసే వృద్ధురాలు (90) శుక్రవారం మృతితో,స్థానిక ప్రజలు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బృందానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు ఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అంత్యక్రియలు చేసే ఆర్థిక స్థోమత తమకి లేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. భిక్షాటన చేసే వృద్ధురాలు కుటుంబ సభ్యుల దీన స్థితిని స్థానికుల ద్వారా తెలుసుకొని మానవత్వంతో స్పందించిన బాలు మృతురాలి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ ద్వారా సొంత ఖర్చులు వెచ్చించి ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉచితంగా సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. చెరుకుపల్లి బాలు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వందలాది సామాజిక, సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందారు. సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించిన బాలు బృందాన్ని స్థానికులు అభినందించారు. అంత్యయక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సీహెచ్. ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, జి.చుక్కయ్య, కె.కాశయ్య,కె.సీతారాములు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 15:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని దుర్గా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ చెందిన ఓబీఆర్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న ఎం.డి. సర్ఫేజ్ ఈ ఏడాది మార్చి 29న విధుల్లో ఉండగా జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనపై స్పందించిన సంబంధిత ఓబీఆర్ కంపెనీ బాధిత టుంబానికి మొత్తం రూ.57 లక్షల పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా రూ.13,86,725లను ఉద్యోగి నష్టపరిహారం క్రింద అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కొత్తగూడెం కార్యాలయంలో ముందుగానే డిపాజిట్ చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.43,13,275లను శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా మృతుని భార్య అసరీ ఖాతూన్ కి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఓబీఆర్ కంపెనీ ఇక్కడ కొనసాగినంతకాలం ఎం.డి. సర్ఫేజ్ కు నెల జీతం రూ.16,500ను ప్రతి నెల ఆయన భార్య ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇందులో భాగంగా ఏప్రిల్ నెల జీతాన్ని ఇప్పటికే జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాసచారి, పీకేఓసి పీవో ఎం.శ్రీరమేష్, ఏజీఎం(పర్సనల్) ఎస్ రమేష్, గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , పికేఓసి2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ , ఓబీఆర్ కంపెనీ ప్రతినిధి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# గిన్నె వాగు పూడ్చేశారు

**- దారి లేని వరదను ఏ దరి కి చేర్చుతారు**

**- చట్టాలు ఏమయ్యాయి: సర్పంచ్ పూనెం రమేష్**

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, మే 15:





గిన్నె వాగు కబ్జాకు గురయ్యింది. వాగు మొత్తం మట్టితో పూడ్చేశారు. వాగు కు పట్టా ఉందంటూ స్థానికులను బుకాయిస్తున్నారు. పరిశీలనకు వెళ్లిన రెవిన్యూ అధికారులను బెదిరిస్తూ మా భూమిలో వాగు ఎలా ప్రవహిస్తోంది అంటూ ఎదురు దాడి కి దిగుతున్న రియల్ మాఫియా వాగులు పూడ్చి వ్యాపారం చేసేందుకు సిద్ధం అయ్యారు. శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన గిన్నెవాగు ని దారి తెన్ను లేకుండా వరదనీటి ని గ్రామలపైకి వదిలేసి ఆక్రమణ చేస్తున్నప్పటికీ అధికారుల్లో కనీస చలనం కనిపించడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని మణుగూరు మండలం లో కట్టు వాగు, మొట్ల వాగు తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగిన గిన్నె వాగు నేడు పూర్తి స్థాయిలో ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో బందీ అయిపోయింది. వర్షాకాలంలో అతి చిన్న వర్షానికి కూడా ముంపు కు గురయ్యే లోతట్టు ప్రాంతాల జాబితాలో గిన్నెవాగు పరీవాహక ప్రాంతం కూడా మణుగూరు మండల అధికారుల దృష్టిలో ఉన్న ప్రత్యేక ప్రాతం. రథం గుట్టనుంచి జాలువారిన నీటితో మొదలై ఎన్నో కుంటలు ,చెరువుల వరద నీటిని తనలో కలుపుకొని ప్రవహించే భారీ వరదను కోడిపుంజల వాగులో విలీనం చేసే గిన్నెవాగును కట్టడి చేసి ,మట్టి తో నింపి కబ్జా కు పాల్పడ్డ ఆక్రమణ దారుల మధ్య వాగు విలవిల లాడుతూ దారి కోసం రెవిన్యూ అధికారుల వైపు దీనంగా ఎదురు చూస్తోంది. కొత్తగూడెంఏటూరునాగారం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పై గిన్నె వాగుపై వరద ఉధృతి మూలంగా రకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం సుమారు 5 దశాబ్దాల క్రితం వంతెన నిర్మించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవల్ వంతెన ను కూడా అపహాస్యం చేస్తూ కబ్జా దారులు ఇక్కడ వాగు లేదు.. ఉన్న భూమి మొత్తం మా పట్టా అంటూ వాగును ఆక్రమించిన దృశ్యం స్థానిక ప్రజల్లో కలవరం నింపుతుంది. మండల పరిధిలోని లంక మల్లారం కట్టుమల్లారం, వాగు మల్లారం, ముద్దుల గూడెం, గుట్టమల్లరం, ముత్యాలమ్మ నగర్ పంచయితీలతో పాటు సమితి సింగారం పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలను ముంపు కు గురి చేసే గిన్నె వాగు వరద పూర్తి గా స్తంభించి పోతే తమ పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రథం గుట్ట మొదలు సింగరేణి పివి కాలనీ ,సి టైప్ కాలనీల మీదుగా వందలాది ఎకరాల్లో వరదనీటి ని కోడి పుంజుల వాగు లోకి చేర్చే గిన్నె వాగు గతి తప్పితే బాధ్యత ఎవరిది. రెండు నెలల నుంచి పక్కా ప్రణాళిక తో వాగును పూడ్చుతున్న పట్టించుకోని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రజల పిర్యాదుతో బయటకు వస్తున్నారు.

**- గిన్నె వాగు కబ్జా పై చర్యలు తీసుకోండి: పూనెం రమేష్**

ఏజెన్సీ చట్టాలను ఉల్లంగిస్తూ ఓ వ్యక్తి భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని అందులో భాగంగా గిన్నె వాగు కూడా కబ్జా గురయ్యింది అని లంక మల్లారం సర్పంచ్ పూనేం రమేష్ ఆరోపిస్తున్నారు. గిన్నె వాగు వరదను అడ్డుకుంటే లోతట్టు ప్రాంతంలో పరిస్థితులు దారుణంగా ఉంటాయని రమేష్ తెలిపారు. వాగు కబ్జా పై తహసీల్దార్ కు పిర్యాదు చేసినట్లు తెలిలిన సర్పంచ్ ,కబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.




# ఈ 18 నుంచి ఏరియా భవిష్యత్ లక్ష్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామ రామచందర్**

మణుగూరు ప్రభాతవార్త, మే 15:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సంస్థ పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై ఎండీటీ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎంకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంస్థ సాధించిన ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు, మల్టీ డిపార్టుమెంటల్ టీమ్స్ (ఎండీటీ ) ఆధ్వర్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, కార్మికుల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంచేందుకు ఈ నెల 18 నుండి 20 వరకు మణుగూరు ఏరియాలోని గనులలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు .ముఖ్యంగా 202627 సంవత్సరపు నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మణుగూరులో 2.10 మిలియన్ టన్నుల సామర్థంతో నూతన ప్రాజెక్టు మణుగూరు ఓసీ విస్తరణ ) ప్రారంభించే యోచనలో ఉన్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్వోటూ బి. శ్రీనివాసచారి పిఓ పీకేఓసి ఎం. శ్రీరమేష్, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏజీఎం(ఇ డి) సిహెచ్. రాంబాబు ఏజీఎం(పర్స నల్) ఎస్ రమేష్ , ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్జీఓసి ఈ. శ్రీనివాస్, డిజీఎం(కెసిహెచ్ పీ ) శ్రీ మదన్ నాయక్ , డిజీఎం(సివిల్) జి. శివ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, డిజీఎం(క్వాలిటీ) నాగ రమేష్ , ఏరియా స్టోర్స్ డిజీఎం రామకృష్ణ డిజీఎం(ఈ ఎం), సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే. స్వప్న ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, పర్చేస్ హెచ్ఓడి కే. సుదర్శన్, గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శ్రీ వై. రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- నిల్వ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**- పాక్స్‌లకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 15:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అశ్వాపురం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ, ఎఐకెయస్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్ సూర్య ప్రకాష్ కు మెమొరాండం అందచేశారు. ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుకమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అశ్వాపురం మండలంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండలాలను నియ మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే రాష్ట్రంలోని 908 సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ పాలక మండలి నియమించాలని గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని, ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లను ఇవాళ పాలక పార్టీ కాంగ్రెస్ సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవాలని చూస్తుందని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నామినేటెడ్ వ్యవస్థకు పూర్తిస్థాయి చట్టబద్ధత లేదని రాజ్యాంగంలోని ఆర్టికల్. 243 జెడ్ హెచ్ ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చూడాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నెల్లిపాక సొసైటీ వైస్ చైర్మన్ కమటం సురేష్, ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, ఈనపల్లి పవన్ సాయి, కొత్తపల్లి సీతారాములు, అక్కెనపల్లి నాగేంద్రబాబు, కణితం ఉపేందర్, తెల్లం వెంకటరమణ, తెల్లం రాజు, బండ్ల తిరుపతయ్య, చెలికాని శ్రీనివాస్, గద్దల రాము, కంచర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్

**- మణుగూరు డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి**



మణుగూరు, ప్రభాతవార్త, మే 15:

నేరాలను అరికట్టే అందుకే కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు మణుగూరు డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా పోలీస్ తనిఖీ నిర్వహించారు. ఈ పోలీస్ తనిఖీల్లో 80 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను గుర్తించి జరిమానా విధించినట్లు, అదేవిధంగా రూ. 80 వేల విలువగల మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులు పూర్తి చేయండి

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- ఆర్ అండ్ బి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందచేసిన సర్పంచ్**

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 15:



మొండికుంట మీదుగా మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారికి ఇరుపక్కలా అసంపూర్తిగా నిర్మించిన డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరుతూ శుక్రవారం ఆర్ అండ్ బి సూపరిండెంట్ కి మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య, ఉపసర్పంచ్ శివారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ మెయిన్ రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో మురుగునీరు నిలుస్తున్నదని, దీనికి తోడు పారిశుధ్య పనులు చేయడం కుదరకపోవడంతో దోమల బెడద ఎక్కువయిందని, రానున్నది వర్షాకాలం కావటంతో మురుగు నీటిలో దోమల తీవ్రత పెరిగి ప్రజలకు, డెంగ్యూ, మలేరియా, వంటి విషజ్వరాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత డ్రైనేజీ గుత్తేదారు పనులను మధ్యలోనే ఆపేయడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారని, అసంపూర్తిగా నిలిచిన డ్రైనేజీ పనులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ,సదరు గుత్తేదారు పట్టించుకోవడం లేదని వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే యథేచ్ఛగా జెసిబితో మట్టి తోలకం...

- చేనులు చెరువులు కుంటలను సైతం వదలని వైనం...
- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- మండిపడుతున్న ప్రజలు

టేకులపల్లి మే 15 ప్రభాతవార్త :





టేకులపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా విపరీతంగా పెరిగిపోయాయని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సులానగర్, టేకులపల్లి, ఆంజనేయపాలెం, కుంటల్లా, బొమ్మనపల్లి పంచాయతీ పరిధుల్లో గుట్టలు, చెరువులు, పట్టా భూముల నుంచి భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.ప్రత్యేకంగా సులానగర్ సమీప ప్రాంతాల్లో నిత్యం ట్రాక్టర్ల ద్వారా మట్టి రవాణా కొనసాగుతోందని, రాత్రి పగలు తేడా లేకుండా.. . ఓవర్‌స్పీడ్‌తో వాహనాలు వెళ్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇక చెరువుల్లో పట్టపగలే యథేచ్ఛగా మట్టి తోలకం జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే అక్రమార్కులు మట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర నిర్మాణ అవసరాల పేరుతో ఒక్క ట్రాక్టర్ మట్టికి రూ.700 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు.అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు కొనసాగుతుండటంతో ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ నష్టం జరుగుతోందని పేర్కొన్నారు.అక్రమ మట్టి తవ్వకాల కారణంగా చెరువుల పరిరక్షణ దెబ్బతింటోందని, భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడే అవకాశముందని అంటున్నారు. వెంటనే ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై టేకులపల్లి తహసిల్దార్‌ను వివరణ కోరగా....మట్టి రవాణాకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అక్రమంగా మట్టి తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లయితే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

- సంఘాల్లో నామినేటెడ్ ఆలోచనను విరమించుకోవాలి
- తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ధర్నా

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 15:



రాష్ట్రంలోని వ్యవసాయ సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలకమండలిని ఏర్పాటు చేసి సంఘాలను బలోపేతం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దారుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అంతేగాక సహకార సంఘాలకు నామినేట్ విధానం ద్వారా పాలక మండలి ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తుందని, ఈ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల భాగస్వామ్యంతో రైతుల షేర్ క్యాపిటల్ తో నడుస్తున్న సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం చేసుకొని రాజకీయ నిరుద్యోగులకు సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లుగా నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టాలని చూడటం సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల పైనున్న పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, తర్వాత రెండు లక్షల వరకు మాత్రమే రుణాలను మాఫీ చేయటంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా రబీ పంటకు పూర్తి స్థాయిలో ఇవ్వాలని కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ద్వారా వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, రోశయ్య, మధు, వెంకటేశ్వర్లు, కోటయ్య, వెంకటేశ్వర్లు, చిమట ముత్తయ్య, ముత్తిలింగం, ఊడల సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాలకే "మున్సిపల్" తూట్లు!

- కలెక్టర్ ఉత్తర్వులను బేఖాతరు చేసిన ఇల్లందు అధికారులు
- రహదారి సమస్యపై రెండేళ్లుగా సాగుతున్న కాలయాపన
- తహసీల్దార్‌కు తెలియకుండానే "రోడ్డు లేదు" అని తప్పుడు నివేదికలు
- ఆర్టీఐ దరఖాస్తుతో బట్టబయలైన అధికారుల నిర్వాకం
- చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్

ఇల్లందు, మే 15, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి ప్రదర్శించాల్సిన అధికారులు.. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలనే బుట్టదాఖలు చేసిన వైనం ఇల్లందు మున్సిపాలిటీలో వెలుగుచూసింది. 150 కుటుంబాల ఆవేదనను సీఎం కార్యాలయం గుర్తించినా, క్షేత్రస్థాయిలోని మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తప్పుడు నివేదికలతో పై అధికారులనే తప్పుదోవ పట్టించారు.

### - అసలు ఏం జరిగింది

ఇల్లందు మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోరహదారి అక్రమ సమస్యపై సుమారు 150 కుటుంబాల ప్రజలు సంతకాలతో కూడిన ఫిర్యాదును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపారు. దీనిపై తక్షణమే స్పందించిన సీఎం కార్యాలయం, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించింది. కలెక్టర్ సైతం మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌లు సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### - ఆర్టీఐతో బయటపడ్డ బండారం

అధికారుల చుట్టూ రెండేళ్లుగా తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో, బాధితులు సమాచార హక్కు చట్టంను ఆశ్రయించారు. సీఎం కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన లేఖలను, వాటిపై తీసుకున్న చర్యలను పరిశీలించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. తప్పుడు నివేదికలు రెవెన్యూ విభాగం (తహసీల్దార్) సంప్రదించకుండానే,



అక్కడ అసలు రహదారే లేదని మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా నివేదికలు తయారు చేసి పంపారు.

### - రికార్డుల మాయం

ప్రస్తుతం ఆర్టీఐ ద్వారా నిలదీయడంతో, తహసీల్దార్ లెటర్ తర్వాత ఇస్తామని, ఫైళ్లు వెతకాలని అధికారులు మాట మారుస్తూ పాత అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. "ముఖ్యమంత్రి ఆదేశాలనే లెక్కచేయని అధికారులు, సామాన్య ప్రజల సమస్యలను ఇంకేం పరిష్కరిస్తారు? తప్పుడు నివేదికలు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి." బాధిత మహిళలు తమటం కళ్యాణి, రజియా, తదితరులు ప్రభుత్వానికి విన్నపంరహదారి లేక నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిరక్ష ్యం వల్ల వందలాది కుటుంబాలు రోడ్డు సౌకర్యానికి దూరమయ్యాయని, తక్షణమే రహదారి కల్పించాలని కోరుతున్నారు.

## సిపిఐ పార్టీ సామర్థ్యాన్ని పటిష్టపరచండి

- సాబీర్ పాషా సిపిఐ పార్టీ మండల సమన్వయకర్తగా ఎన్నికైన మోరంపూడి నాగేశ్వరరావు
- పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపు

అన్నపురెడ్డిపల్లి, మే 15, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సామర్థ్యశక్తిని. ప్రజల్లోకి తీసుకెళ్ళాలని. సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా కోరారు.సిపిఐ పార్టీ సమావేశం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సాబీర్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. సమావేశంలో సిపిఐ పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యాచరణను ప్రారంభించాలని. జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. మండలంలో పార్టీ విస్తరణ అంశంపై నాయకులతో చర్చించి.ప్రజా సమస్యలు పరిష్కార దిశగా ప్రజలతో చేరువుగా ఉంటూ శక్తివంతమైన పనితీరుతో పనిచేయాలని. పార్టీ బలోపేతానికి శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల సమన్వయకర్తగా మోరంపూడి నాగేశ్వరరావు ను నాయకులు కార్యకర్తలు ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





సభ్యుడు జడ శ్రీను,సిపిఐ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి వుకే నారాయణ, సహాయ కార్యదర్శి పలగాని రామకృష్ణ, సిపిఐ పార్టీ చంద్రుగొండ మండల కార్యదర్శి బొర్రా కేశవులు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

**అశ్వారావుపేట అర్బన్, మే 15 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాస్ లైన్




డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ ఒక అమ్మాయిని మాయమాటలతో లొంగదీసుకొని, అత్యాచారానికి ఒడిగట్టడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. తప్పు చేసిన నిందితుడిని రక్షి ంచడమే కాకుండా, బాధితురాలైన అమ్మాయిపైనే తిరిగి కేసు బనాయించడం సభ్య సమాజానికి సిగ్గుచేటని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని కేసును పక్కదారి పట్టిస్తున్న బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, మునేష్, కంగాల భూలక్ష్మి ్మ, తుర్రం జానకి, అజిత, మోనిక, రామారావు, శీను, చిలకరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలని సన్మానించిన నాయకులు..

**దమ్మపేట, మే 15 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం మొట్టమొదటిసారి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును



అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు చెందిన పలువురు కలుసుకొని తమ శుభాకాంక్షలు తెలిపారు. 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తుమ్మల చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కలగజేయాలని, భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు కె.వి సత్యనారాయణ, కాసాని నాగ ప్రసాదు, ఎర్ర వసంతరావు, బొల్లికొండ ప్రభాకర్ తో పాటు నిర్మల పుల్లారావు, సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## కామేపల్లి లో కన్నుల పండుగగా గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన**

**పాఠకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలకు ఘన సన్మానం**

**సభ్యత్వ నమోదుకు విశేష స్పందన**

**విజ్ఞానం వినోదానికి నిలయాలు గ్రంథాలయాలు**

**ఎంపీవో మల్లెల రవీందర్, లైబ్రేరియన్ లలిత కుమారి, ఉప సర్పంచ్ నాగమణి**

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:**

కామేపల్లి శాఖ గ్రంథాలయంలో కన్నుల పండుగగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ దినో త్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా ని ర్వహించారు.లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి సారధ్యంలో పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఉపన్యాసాలు, గ్రంథాలయ సేవలపై సమీక్ష, గ్రంథాలయ పాఠకులు,గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించారు.మామిడి తోరణాలు,పూలతో





భాగస్వాములు అయి నవారికి ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇన్చార్జ్ ఎంపీవో మల్లెల రవీందర్, లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,ఆర్ ఐ వి జయభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు ఆర్.నరసింహ,ఎల్.నాగలక్షి ్మ, జిపిఓ అనిల్, ఉపాధ్యాయురాలు పేరసాని ఉష, కేజీబీవీ ఉపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ఆధునిక గ్రంథాలయాలు దేవాలయాలన్నారు.విజ్ఞానము, వినోదాని కి గ్రంధాలయాలు నిలయాలన్నారు.గ్రంథాలయ సేవలను పాఠకులు, చందాదా రులు, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రం థాలయం అభివృద్ధికి, సదుపాయాల కల్పనకు తోడ్పాటు ఇవ్వాలని కోరారు.వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన పుస్తక ప్రదర్శనకు, సభ్యత్వ నమోదు కార్యక్రమం కు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, గ్రామ పెద్దలు కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య, మండల ప్రజా పరిషత్ కు చెందిన ఉద్యోగులు మైలవరపు సాంబశివరావు, కాంత కుమారి, మూడు సుజాత, పాఠకులు భైరోజు శ్రీనివాసచారి, పేరసాని సందీప్, కేశగాని ప్రసాద్, వర్ల ఇసాక్, తులసి, కేజీబీవీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాఠకులు, చందాదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మల్లెల రవీందర్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉదయ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాఠకులు, చందా దారులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బండిని అరెస్టు చేయాలంటూ సిపిఎం నిరసన

**దమ్మపేట, మే 15 ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కుమారుడు బండి సాయి భగీరథు ను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గం నుండి పండి సంజయ్ వెంటనే బర్తరఫ్ చేయాలని అదేవిధంగా పండి సంజయ్ కుమారుడు సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని, కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు, బలహీనులకి ఒక చట్టం బలవంతులకి మంత్రులు చట్టం ఉంటుందా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్షీ ్మనారాయణ, మండల కమిటీ సభ్యులు కొలిక్కిపోగు శ్రీనివాసరావు, ఉసికెల రామకృష్ణ, సుమంత్, కార్తీక్, రాకేష్, వంశీ, రామయ్య, అభిషేక్ పాల్గొన్నారు.







## దివ్యాంగుల పునరావాస సమావేశం

**దమ్మపేట రూరల్ మే 15 ప్రభాతవార్త :**

దమ్మపేట మండల సమాఖ్య పరిధిలోగల మదర్ థెరిసా దివ్యాంగుల పునరావాస సేవ కేంద్రం నందు బుద్ధి మాంద్యత కలిగిన పిల్లల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ



సమావేశంలో డిఆర్డిఏ నుండి డి.పి.ఎం సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.పి.ఎం మాట్లాడుతూ సెంటర్ ద్వారా అందించే సేవలను ప్రతి గ్రామంలో అవసరమైన అందరిని గుర్తిస్తూ సక్రమంగా సేవలను అందజేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలైన దివ్యాంగుల పెన్షన్, ఉపకరణాలు, శాస్త్ర చికిత్సలు కూడా సమయానుకూలంగా అందించాలన్నారు. దివ్యాంగులకు అందించే థెరపీ సేవలను సెంటర్ కు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వారి తల్లిదండ్రులకు వివరించారు. దివ్యాంగులైన పిల్లలు భవిష్యత్తులో ఎవరిపైన ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మండల సమైక్య ప్రతినిధులు ఏపీఎం, ప్రొఫెషనల్స్ సి.సి.సత్తిబాబు, ఎన్ హెచ్ సి సెంటర్ సిబ్బంది దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో పుస్తక ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు

**అశ్వారావుపేట టౌన్, మే 15 ప్రభాతవార్త:**

విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పుస్తక ప్రదర్శనను నిర్వహించి విద్యార్థులకు డిజిటల్



యుగంలో పుస్తకం ఆవశ్యకత అన్న అంశంపై వ్యాస రచనపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత మాట్లాడుతూ మనకు మంచి జ్ఞానాన్ని అందించేది పుస్తకమేనని పుస్తకంతో మమేకమైతే ఎటువంటి వత్తిడిలు ఉండవని అన్నారు. వేసవి సెలవులలో గ్రంధాలయ పుస్తకాలను చదవాలని వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో పాటు సంస్కర్తలు, ఉన్నత వ్యక్తుల జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలు, కథల పుస్తకాలు ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్ర మంలో గ్రంధాలయ ఇంచార్జి పి.పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్, కెఆర్‌సి ప్రసాద్, సువార్తమ్మ సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను నిలువు దోచుకుంటున్న రైస్ మిల్లర్లు

### సీపీఐ (ఎంఎల్‌న్యూ డెమోక్రసీ)

*కొణిజర్ల మే 15 ప్రభాత వార్త :*

రైతులు ఆరుగాలం కష్టపడిమ పండించిన ధాన్యాన్ని తాలు తరుగు పేరుతో మిల్లర్లు అందిన కాడికి దోచుకుంటున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ఆరోపించారు. మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామంలో శుక్రవారం బాణోత్ కిషన్ అధ్యక్షతన



జరిగిన వైరా సబ్ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్ళ కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు గోనే సంచులు సరఫరా చేయడం లేదని కాటా వేసిన తర్వాత రవాణా చేసేందుకు సకాలంలో లారీలు సరఫరా జరగడం లేదన్నారు. కాటా చేసిన తర్వాత మిల్లు వద్దకు తీసుకు వస్తే తరుగు తాలు పేరుతో క్వింటాకు 10 నుంచి 15 కేజీలు మిల్లర్ల కోత విధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలు దళారీలకు మేలు చేసే విధంగా న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె. ఖాసిం మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో వైరా సబ్ డివిజన్ నాయకులు ఆంగోత్ భాషా ఇస్లావత్ కృష్ణ రొంటే గంగన్న చల్లా ఉపేందర్ బంటు లచ్చన్న గుగులోతు దసురు గుగులోతు బాబు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*కొణిజర్ల మే 15ప్రభాత వార్త :*

ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు బోయినపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా



మండలంలో పలు పెద్దగోపతి, చిన్నమునగాల గ్రామాల్లో గ్రామీణ బ్యాంక్ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉపాది హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వమే నిధులు సమకూర్చేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన చట్ట సవరణ ప్రకారం ఉపాధి హామీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు మంజూరు చేయాలని కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వీబిజీ రామ్ జీ గా పేరు మార్చి పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ నుండి తరలించిన 50 పశువులకు మేత, నీటి సదుపాయం కొమ్మినేపల్లి పంచాయతీ కార్యదర్శి జి.శంకర్

*కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని పండితాపురం పశువుల సంతకు 50 పశువులను తిరుమలా యపాలెం చెక్ పోస్ట్ నుండి పోలీసులు శుక్రవారం తరలించారు.వేసవి కాలం దృష్ట్యా వాటికి సంత ప్రాంగణంలో సంరక్షణ కొరకు గడ్డి, తాగు నీటి సదుపాయం ను కల్పించడం జరిగిందని ఆ పంచాయతీ కార్యదర్శి జి.శంకర్,సర్పంచ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత 10 వ,తరగతి పూర్వ విద్యార్థుల ఔదార్యం

*కామేపల్లి, మే 15 ప్రభాతవార్త :*

స్నేహితుడి కుటుంబానికి చేయూతను అందించి 10వ,తరగతి పూర్వ విద్యార్థు లు ఔదార్యమును చాటుకున్నారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గత పది రోజుల క్రితం ట్రాక్టర్ ప్రమాదంలో



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన వేముల ఉపేందర్ మృతి చెందారు.అతనితో విద్య ను అభ్యసించిన సహా విద్యార్థులు శుక్రవారం వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఉపేందర్ కుటుంబానికి మేమున్నామంటూ రూ. 40,000 ఆర్థిక సహాయం గా అందజేశా రు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ సహ విద్యార్థులు వేముల వెంకటనారాయణ, దేవేండ్ల నరసింహారావు ( సురక్ష హాస్పిటల్ కొత్త గూడెం),బత్తుల రవిబాబు, కుడితి నరేష్,బత్తుల వెంకటరావు,కొరివి కోటయ్య,దేవండ్ల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.ఇలాంటి మంచి కార్యక్ర మాలు నిర్వహించడం పట్ల వారి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చే శారు.ఒక మంచి సంప్రదా యానికి శ్రీకారం చుట్టిన పూర్వ విద్యార్థులకు వేముల వెంకటనారాయణ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైరా ఎం ఈ ఓ గా చావా శ్రీనివాసరావు నియామకం

*వైరా టౌన్ మే 15 (ప్రభాతవార్త)*

వైరా మండల విద్యాశాఖాధికారిగా మండల పరిధిలోని గన్నవరం జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఐ ఏ ఎస్ ఉత్తర్వులు జారీ చేసారు. వైరా తో హనుమకొండ జిల్లా దామెర, పరకాల మండలాల విద్యాశాఖాధికారులుగా బానోత్ జమ్ము,సి హెచ్ సురేందర్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## సర్పంచ్ జవ్వాజి అశ్విని అభినందించిన సిరిసిల్ల రాజయ్య

*వైరా రూరల్ మే 15 (ప్రభాతవార్త)*

వైరా మండలం తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు శుక్రవారం సూర్యాపేటలో కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ



రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘం సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ చైర్పర్సన్ సిరిసిల్ల రాజయ్య సర్పంచులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలోనే తాటిపూడి గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ ప్రభుత్వం సర్పం చులు ఇచ్చే అధికారాలతో పాటు ప్రజాదనాన్ని ఏ విధంగా సమకూర్చుకోవాలి అనే దానిపై మాట్లాడిన జవ్వాజి అశ్వని మాటలకు సిరిసిల్ల రాజయ్య, సూర్యపేట జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు పంచాయతీ అధికారులు ఆమెను మెచ్చుకొని అభినందించారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి సంపద సమకూర్చుకునే విధంగా చూసుకొని ఆ సంపదను నిలువ చేసుకుని విధంగా చూసుకోవాలని సర్పంచులకు సూచనలు చేశారు.




## రెండు ఫోటోల విధానం రద్దు చేయాలి

### జాతీయ ఉపాధి పథకం పేరు పునరుద్ధరించాలి

### సిపిఐ నాయకులు సుధాకర్

*కారేపల్లి మే 15 ప్రభాత వార్త*

వి బి జి రామ్ జి పథకంలో నేడు అనుసరిస్తున్న రెండు ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా జాతీయ సమితి సభ్యులు



ఉంగరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం పిలుపులో భాగంగా జాతీయ ఉపాధి హామీ కార్మికుల దేశవ్యాప్త సమ్మె కనుగుణంగా శుక్రవారం పరిధిలోని బాజుమల్లెయి గూడెంగ్రామపంచాయతీ పరిధిలో సమ్మె చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల పని దినాలను 200కు పెంచే విధంగా అలాగే రోజు కూలి 600 రూపాయలు అమలు చేయాలని కోరారు. పని ప్రదేశంలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కనీస అవసరాల మెడికల్ కిట్టు ప్రదేశంలో మంచినీళ్ళు ఏర్పాటు ఉండాలన్నారు. కార్మికులందరికీ పనిముట్లు పార పలుగు తట్ట ప్రభుత్వమే మంజూరు చేయాలని పని ప్రదేశంలో కార్మికులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వమే కార్మికులకు ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియం భరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాజుమల్లాయిగూడెం సర్పంచ్ కోరం కోటమ్మ గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మగాని మహేష్ నాయకులు మోహన్ రావు గట్టుకోల వెంకటేశ్వర్లు గోకర సైదులు వెంకటస్వామి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఐదవ వార్డు ప్రజలకు తొలగిన నీటిఇబ్బందులు

### సర్పంచి చొరవతో సమస్య పరిష్కారం

*కారేపల్లి మే 15 ప్రభాతవార్త*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ ఐదవ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గ్రామ సర్పంచ్ హీరా లాల్ చొరవతో పరిష్కరించారు.భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ పరిధి 5 వార్డ్ పరిధి లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించే క్రమంలో సర్పంచ్ ఈ మధ్య కాలం లో బోర్ ఏర్పాటు చేశారు.. దాని తో నీళ్ల సరఫరా జరుగుతున్న, మిషన్ భగీరథ నీళ్ల ఇబ్బంది ఏర్పడితే ప్రజలకు ఇబ్బంది లేకుండా బోర్ నీళ్ల ను ప్రజలకు అందించేదానికి బోర్ నుండి పైప్ కనెక్షన్ ద్వారా నీళ్లను ట్యాంక్ ఎక్కించి, పరిశీలించారు, ఈ పనులను చుసిన ప్రజలు పాలకవర్గ పనితీరు పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ హీరాలాల్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలు నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి, పి అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు, గాంధీ, పంచాయితీ సిబ్బంది నంద, హేంచంద్, రమేష్, రాధ, నాయకులు జర్పలా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే సత్తుపల్లి అగ్రస్థానం....

**- పేదవాడి కళ్ళలో ఆనందమే నిజమైన సేవ: ఎమ్మెల్యే**

**- రాష్ట్రస్థాయి రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యేకి కితాబిచ్చిన మంత్రులు పొంగులేటి, శ్రీహరి..**



**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త :** పది సంవత్సరాల నుంచి గూడు కోసంఎదురుచూస్తున్న పేదవాడి సొంతింటి కల సాకారం కావాలని కలలగన్న ఇందిరమ్మ పాలనలోనే అది సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానాన్నికైవసం చేసుకుంది. హైదరాబాద్‌లోని గృహ నిర్మాణ శాఖ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి క్రీడలో యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో వివరాలను వెల్లడించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షి స్తూ, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్న స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి కి ఈ ఫలితం దక్కింది. రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతోనియోజకవర్గానికి ఈ అరుదైనగౌరవందక్కింది.




**- సత్తుపల్లి నియోజకవర్గ ప్రగతి గణాంకాలు...**

నియోజకవర్గానికి మంజూరైన ఇళ్లు3,433 (98 మంజూరు పూర్తి), ప్రారంభమైన పనులు పూర్తి 3,267 (93.3 ), పూర్తయిన ఇళ్లు 1,503, వెచ్చించిన నిధులు: ..99.93 కోట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు.... నియోజకవర్గంలో చేపట్టిన 1,229 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 1,160 ఇళ్లు పూర్తి కాగా, 95.72 గృహ ప్రవేశాలు జరిగాయి.

**- రాష్ట్రంలోనే సత్తుపల్లి ఆదర్శం....**

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కృషి పట్టుదల వల్ల తెలంగాణ రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, క్రీడలో యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి లు ఎమ్మెల్యేని ప్రశంసించారు. ఎన్నో సంవత్సరాలగా గూడు కోసం ఇబ్బందులు పడుకుంటూ డేరాలు వేసుకొని గుడారాల్లోకాలం వెళ్లదీస్తూ ఎదురుచూస్తు నేడు ఇందిరమ్మ పాలనలో సొంతంగా ఇల్లు నిర్మించుకున్నపేదవాడి కళ్ళల్లో ఆనందం చూడటమే అదే భాగ్యం అని అంతకన్నా సేవ ఇంకేమి కావాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ప్రభాతవార్తతో పంచుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేదలకు సొంత ఇంటికలనెరవేరుస్తున్నందుకు ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.




## గ్రంధాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం..

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా సత్తుపల్లి శాఖ గ్రంథాలయంలో శుక్రవారం లైబ్రేరియన్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. శాఖా గ్రంధాలయం సత్తుపల్లి నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యావంతులైన, నిరుద్యోగులకు, ఎంతో విజ్ఞానదాయకమైన పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైనపుస్తకాలనుఎడ్యుకేషన్ డే సందర్భంగా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారినక్కరాజేశ్వరరావు పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యత పుస్తక పఠన గురించి రీడర్స్ కు, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి మోటివేషన్ స్కిల్స్ వారికి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి అధికంగా పాఠకులు, సీనియర్సిటిజన్స్ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దండి...

**- మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లకు మంత్రి తుమ్మల సూచనలు..**



**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగురాష్ట్రాలకుసరిహద్దుముఖ ద్వారం అయినా సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్సిపల్ పాలకవర్గానికి కీలక సూచనలు చేశారు. సత్తుపల్లి లో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు నివాసంలో శుక్రవారం సత్తుపల్లి పాలకవర్గం చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు ల తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మలను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వారితో మాట్లాడుతూ డివైడర్ లో మొక్కలు రోడ్లు ఎప్పుడు నీటుగా ఉండాలని పట్టణంలోసిద్ధారం,కాకర్లపల్లి, రోడ్లు వెడల్పు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెడల్పు కార్యక్రమంలో కొంత నష్టము జరిగిన ఆ రోడ్లో నివాసముంటున్న ఇళ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని రోడ్లు వెడల్పుగా ఉంటే రవాణా మార్గం మెరుగుపడుతుందని ఈ విషయంపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల వారికితెలిపారు. రాజకీయాల్లో అవకాశంఅరుదుగావస్తుందని వచ్చిన అవకాశాన్ని పట్టణం అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తే పది కాలాలు పాటు అభివృద్ధి గురించి చెప్పుకుంటారనిమున్సిపాలిటీలో పారదర్శకమైన పాలన అందించాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అమృత్ పథకం పేరుతో బూడుతున్న సైడ్ డ్రైన్స్...

**- వార్డులు పరిశీలించిన కమిషనర్, కాంగ్రెస్ నేత..**

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త :**

కొండ నాలుకకి మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది అనే వెనకటి సామెత లా ఉంది మున్సిపాలిటీలో వీధుల్లో అమృత పథకం2.0 పేరుతో చేసే పనులు తీరు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో దాదాపు 20 ఏళ్ల పైగా త్రాగునీటి సౌకర్యం కోసం పివిసి పైపులు ఏర్పాటు చేసి త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో పలు వార్డుల్లో ఇట్టి పైపులకు రంధ్రాలు పడి అట్టి పైపుల్లోకి నల్లటి మసి చేరి పేరుకుపోయి అక్కడ అక్కడ లీకులు అయ్యి, త్రాగునీరు పూర్తి స్థాయిలో ప్రజలకు నీరు అందకఇబ్బందిపడుతున్నారు. 40 కిలోమీటర్లు 14 కోట్లు మంజూరు.... కేంద్ర ప్రభుత్వ పథకం అయినా అమృత్2.0 ద్వారా సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో 40 కిలోమీటర్ల మేర పైపులైన్ వెయ్యటానికి గాను దాదాపు 14కోట్లరూపాయలుమంజూరయ్యాయి. ఉన్న పాత పివిసి పైపులు తవ్వి అమృత పథకం కింద మంజూరైన ఇనుప పైపులను వేయటానికి చేసే పనులు వల్ల డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని నీలు నిలవ ఉండే దుర్వాసన వస్తున్నాయని ఆయా వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పైప్ లైన్ లో ఏసే కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు తవ్వి రోడ్డు మీద రాళ్లు, మట్టి పెల్లలు, వదిలేసి వెళ్ళటం వల్ల ఇవి సైడ్ డ్రమ్స్ లో పడిపోయి వాడుకున్న నీళ్లు పారుదల లేక నిల్వ ఉండటం వల్ల దుర్వాసన గురవుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. పరిశీలించిన కమిషనర్ కాంగ్రెస్ నేత.... అమృత పథకం2 .0 ద్వారా కొత్తగా చేస్తున్న పైపుల వల్ల సైడ్ డ్రైన్లు లలో రాళ్లు మట్టిపడిభూడిపోతున్నాయని ప్రజలు ఫిర్యాదుల మేరకు శుక్రవారం 18 వ వార్డు వెంకటేశ్వర టాకీస్, సిద్ధారం రోడ్ లోని ట్రైన్స్ లను మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మున్సిపల్ ఏఈ సురేష్, లు పరిశీలించారు. వెంటనే బూడిపోయిన ట్రైన్స్ లోని మట్టి రాళ్లు క్లియర్ చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.





## హాస్పటల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి...

**- వైద్యాధికారికి వినతి పత్రం ఇచ్చిన రామకృష్ణ..**

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేతనాన్ని తక్షణమే చెల్లించాలనీ, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, హాస్పటల్ శానిటేషన్ వర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తడికమళ్ళ యోబు ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సత్తుపల్లి ఏరియా సూపరిండెంటెంట్ డాక్టర్ సురేష్ నారాయణకి శుక్రవారం వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ100 పడకల ఆసుపత్రి ప్రారంభించి నెలరోజులు అవుతున్న 60 మంది కార్మికులు చేయాల్సిన పనిని 20 మందితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి శానిటేషన్ కార్మికులకు పెంచాలని కోరారు. అలాగే పని చేస్తున్నటువంటి కార్మికులకు గత మూడు నెలలుగా రావలసిన వేతనం తక్షణమే ఇవ్వాలని కోరారు. కార్మికుల ఖాతాలో పిఎఫ్ డబ్బులు జమ కావట్లేదని తక్షణమే పిఎఫ్ ని కార్మికుల ఖాతాలో జమ చేయాలని ఒక ముగ్గురికి కార్మికులకు పిఎఫ్ ఖాతాలు అసలు తెరవలేదని తక్షణమే స్పందించి పిఎఫ్ ఖాతాలు తెరిసి కాంట్రాక్టు ద్వారా వారికి రావాల్సిన పిఎఫ్ డబ్బులను జమ చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రామకృష్ణ, ఏబూలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుమారి, యశోద, పద్మ, లక్ష్మి ్మ, శ్రీను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పెనుబల్లి, మే 15, ప్రభాతవార్త:** పెనుబల్లి మండలం టేకులపల్లి లో గల ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టిబి రూపస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి అనే వెబ్ సైట్ ను సందర్శించాలని దరఖాస్తుకు చివరి తేదీ 25. 05.2026 అని బాలికలకు కాలేజీ క్యాంపస్ లో హాస్టల్ వసతి కలదని, కాబట్టి ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, మే 15 (ప్రభాతవార్త):*
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకుని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి



పరంజ్యోతి వెల్లడించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది ప్రతి ఒక్కరికి అవసరమని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. అదే విధంగా కళాశాల గ్రంథాలయం లోని ముఖ్యమైన పుస్తకాలను ప్రదర్శించారు. ఈ పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి వివిధ అంశాలపై సంకలనం చేసిన పలు పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ ఇంచార్జ్ జెడ్. మార్జియనా, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఏసిఎస్ ఉపాధ్యక్షులు కనకరాజుకు సన్మానం

*నేలకొండపల్లి, మే 15 (ప్రభాతవార్త):*
నేలకొండపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షులుగా బైరవునిపల్లి గ్రామంకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు కనకబండి కనకరాజు ఎన్నికైనారు. శుక్రవారం



బైరవునిపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కనకబండి కనకరాజుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మరికంటి రేణుబాబు, గ్రామ నాయకులు కనకబండి మధుసూదన్ రావు, మరికంటి శీతరాములు, పెద్దపాక వెంకటేశ్వర్లు, మరికంటి వీరబాబు, మరికంటి ఉపేందర్, తెల్లాకుల వెంకటేశ్వర్లు, బొల్లం వెంకన్న, గరిదేపల్లి లక్ష్మణ్, కొత్త రాజేష్, చల్ల వీరయ్య, లింగనబోయిన నాగేశ్వరరావు, లింగనబోయిన వెంకన్న, మరికంటి నర్సింహారావు, మల్లెల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవం

*నేలకొండపల్లి, మే 15 (ప్రభాతవార్త):*
మూటాపురం గ్రామం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నిర్మాణం జరిగి పన్నెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఆ దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అష్టబంధన మహా సంప్రోక్షణ సహిత పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యహవాచన, స్వామి వారికి పంచామృత స్నపన, పన, తిరుమంజనం,. ఉదయం గంటలు1052 నిమిషాలకు శాంతి కళ్యాణం నిర్వహించారు. శ్రీ వైఖానస శాస్త్రానుసారం శతాధిక ప్రతిష్టాపన ఆచార్యులు, ముత్తారంకు చెందిన యాజ్ఞీకులు బుర్ర వాసుదేవా చార్యులు, చిలకమర్రి రంగనాథ చార్యులు ఆధ్వర్యంలో పుష్కర మహోత్సవాలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలి..

*కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :*
ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో శుక్రవారం లాల్ సింగ్ తండా పంచాయతీ కార్యదర్శికి నాయకులు వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కూసుమంచి మండల కార్యదర్శి భూక్యా నరసింహా మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించి, కొనసాగించాలని విజిపి రామ్ జి పథకాన్నిరద్దు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మికులకుకనీసం వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రాంతంలో రోజుకు రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని తక్షణమే రద్దు చేయాలని వినతిపత్రంలో కోరారు. పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలను కల్పించాలని, ప్రతి రోజు 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా లాలు, మాజీ వార్డ్ మెంబర్ భూక్యా నేహు, భూక్యా పీరియా, ధరావత్ శీను, ధరావత్ రమేష్, ధరావత్ మేఘ్య, భూక్యా పీక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా వారోత్సవాల నిర్వహణ

*కూసుమంచి, మే 15, (ప్రభాతవార్త) :*
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, కూసుమంచిలో విద్యా వారోత్సవాలు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి



కూసుమంచి సర్పంచ్ కొండ కృష్ణవేణి మాట్లాడుతూ.. మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీల సర్పంచులందరూ పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గురువాయిగూడెం సర్పంచ్ బానోతు భీక్యం మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అందుబాటులో లేని సమయంలో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఖర్చుతో చదవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ప్రస్తుతం కూసుమంచి మండలంలోనే ప్రభుత్వ కళాశాల అందుబాటులో ఉండటం విద్యార్థులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ.. 2024 సంవత్సరంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో కూసుమంచి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడం ఈ ప్రాంత ప్రజలకు ఒక గొప్ప వరమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలి !!

**సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

*తిరుమలాయపాలెం, మే 15(ప్రభాత వార్త)*
కేంద్ర ప్రభుత్వం వరుసగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు సాధారణ ప్రజలకు, ముఖ్యంగా కార్మికులు, రైతులు, చిన్న వ్యాపారులు మరియు ప్రయాణికులకు తీవ్ర భారంగా మారుతున్నాయని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని, దీని ప్రభావంతో మధ్యతరగతి, పేద ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం నిరంతరం ఇంధన ధరలను పెంచడం ప్రజావ్యతిరేక చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నులు విధించడం ద్వారా ప్రజలపై అనవసర భారం మోపుతున్నారని విమర్శించారు.




## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల పెంపుదలను నిరసిస్తూ సీపీఐ వినూత్న నిరసన ధర్నా

*నేలకొండపల్లి, మే 15 (ప్రభాతవార్త):*
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు



శుక్రవారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ఆటోకు తాడు కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ నుండి పిఎస్ఆర్ సెంటర్ వరకు ఆటోకు తాడు కట్టి లాగుతూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం, ఖమ్మం కోదాడ రోడ్డు పై వారు బైఠాయించి నిరసన ధర్నా ఆందోళన నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పాలపాటి అశోక్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు కాశబోయిన అయోధ్య, ఎస్.కె. సలాం, మూడు శ్రీనివాసరావు, కొండ్రుగట్లు నాగరాజు, చెన్నబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శాండ్ బజార్ సద్వినియోగం చేసుకోండి..

*కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలకేంద్రంలో నిర్వహించబడుతున్న శాండ్ బజార్ ను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇసుక అవసరం ఉన్న ఎవరైనా



సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డీ సైదులు సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...ఇసుక అవసరం ఉన్న వారు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజల అవసరాలను గమనంలో ఉంచుకుని మండలకేంద్రంలో డంప్ యార్డ్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణం చేపట్టే వారు నేరుగా కార్యాలయంలో సంప్రదిస్తే మైనింగ్ శాఖనుంచి కావాల్సిన ఇసుక దిగుమతి చేసుకుని అవసరం ఉన్నవారికి సరఫరా చేస్తామని తెలిపారు. బయట కొనుగోలు చేసి వేలకువేలు నష్టపోవద్దని సూచించారు. ఇసుక ఇక డంపింగ్ యార్డ్ కు రాదని, యార్డ్ ఎత్తివేశారని వచ్చే వదంతులు నమ్మి, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని కోరారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇసుక అందిస్తుందని సూచించారు.

# ప్రమాదాల నియంత్రణపై టేబుల్ టాప్ ఎక్సర్సైజ్

## ఈనెల 18న బూర్గంపాడులో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ

కొత్తగూడెం, మే 15 ప్రభాతవార్త

జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీఆర్పీఎఫ్ కమాండెంట్ రితికేష్ ఠాగూర్, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్‌తో పాటు డీఎఫ్ఓ, పోలీస్, రెవెన్యూ, ఎస్‌డీఆర్ఎఫ్, సాగునీటి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహాల్ మాట్లాడుతూ జిల్లాల్లో వరదలు, అటవీ అగ్ని ప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించబడిన నేపథ్యంలో వరదలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సహాయక చర్యలు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై ఈ కాన్ఫరెన్స్‌లో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు సంభవించిన సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో ఎలా స్పందించాలి, అగ్నిమాపక చర్యలను ఎలా చేపట్టాలనే అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 18న బూర్గంపాడు మండలంలో నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్‌ను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎన్‌డిఎంఏ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.








## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, మే 15 ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, రైతులకు నష్టం కలుగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేసింది. ఇందులో భాగంగానే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ సుజాతనగర్లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సంబంధిత శాఖల అధికారులతో కలిసి రైతులతో సమావేశమయ్యారు. అక్కడ పాల్గొన్న రైతులు ఎస్పీ గారికి తమ సమస్యల గురించి తెలియజేశారు. అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు సంబంధించి, ధాన్యాన్ని కప్పి ఉంచడానికి ఉపయోగించే తార్పాలిన్ పట్టాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులతో పాటు పోలీసు వారికి కూడా సమాచారం అందించాలని కోరారు. అనంతరం అక్కడ ధాన్యం కొనుగోలు విధానాన్ని, ధాన్యాన్ని గ్రేడింగ్ చేసే విధానాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, ఎస్పై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమాదేవి, రవి , ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు అయ్యేలా గర్భిణీలకు యోగాసనాలు...

**మోటివేషన్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి**

**జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్**

కొత్తగూడెం, మే 15 ప్రభాతవార్త

నార్మల్ డెలివరీ మోటివేషన్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రాద్రి జిల్లాలో గర్భిణీ స్త్రీలలలో సాధారణ ప్రసవాలు ఎక్కువ శాతం అయ్యేలాగా యోగాసనాలు నేర్పించవలెనని వైద్యాధికారుల జూమ్ సమావేశంలో డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైద్యాధికారుల అనుమతి లేకుండా సెలవులు తీసుకోరాదని, మూడు రోజులకుపైగా సెలవులు ఉంటే ముందస్తు ఆమోదం తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రతి రోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మెడికల్ ఆఫీసర్లు సమగ్ర పర్యవేక్షణ చేపట్టి సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై బాధ్యత నిర్ణయించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఆర్ఎం టీమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించి జిల్లాలో అత్యధికంగా సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని రిపోర్టు ఇవ్వడం వలన, సాధారణ ప్రసవాలు పెంచడానికి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించడానికి, వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఆరోగ్య కేంద్రంలో "నార్మల్ డెలివరీ మోటివేషన్ గ్రూపులు" ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గర్భిణీలకు ఆరోగ్య విద్య అందిస్తూ సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణీలకు ఏఎన్సీ క్లినిక్స్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, రక్తహీనత నివారణ, బాలల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, ఊబకాయం నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బందివారికి కేటాయించిన ఆరోగ్య కార్యక్రమాల విధులు తప్పనిసరిగా అమలు చేయాలని వారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

# 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు...**

**ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది**



ఖమ్మం మే15, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 202526లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియ జేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్క జొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

**జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 15 ప్రభాతవార్త

జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 పరీక్షా కేంద్రాలలో గణిత శాస్త్రం పేపర్1బి, బోటనీ పేపర్1, రాజకీయ శాస్త్రం పేపర్1 పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు జనరల్ విభాగంలో 2971 మంది, వొకేషనల్ విభాగంలో 217 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 3188 మంది కేటాయించగా, అందులో 3037 మంది హాజరయ్యారని తెలిపారు. జనరల్ విభాగంలో 132 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది కలిపి మొత్తం 151 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలో పరీక్షలు పూర్తిగా ప్రశాంతంగా సాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఫోక్సో నిందితుడిని కాపాడుతున్న కేంద్రం

**భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి**

**మాస్ లైన్ రెండు మండలాల కార్యదర్శి డివిజన్ కార్యవర్గ సభ్యులు**

*కారేపల్లి మే 15 ప్రభాతవార్త*

మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ పై నమోదైన పోక్సో నిందితుడిని కేంద్ర ప్రభుత్వం కాపాడాలని ప్రయత్నిస్తుందని రెండు మండలాల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ కార్యవర్గ సభ్యులు గూగుల్ తేజా నాయక్ ఆరోపించారు . మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు వారు మాట్లాడుతూ ఫోక్స్ కేసు నమోదయి మూడు రోజులు కావస్తున్న పోలీసులు ఇప్పటివరకు బండి భగీరథ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు.. పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్ ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని నిబంధనలు ఉన్నా పోలీసులు అటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు గతంలో కూడా బండి సాయి భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయన్నారు. కేంద్రమంత్రి అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా ఆ పదవికి రాజీనామా చేయాల్సింది పోయి అదొక రాజకీయ కుట్ర అని ప్రకటించడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు సత్తిరెడ్డి భాస్కర్ పాల్గొన్నారు .



# నాచారం అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 24వ తిరు నక్షత్ర వేడుక.

**అశేష భక్త జన సందోహం మధ్య స్వామివారి శిలా రూపానికి అభిషేకాలు.**

**సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు**

**మొగిలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు బహుకరణ.**

*ఏన్కూరు,మే 15, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య శ్రీ వీరభద్రుని స్వామి గుట్టపై స్వ యంభుగా వెలసిన అద్భుత శ్రీ వెంకటేశ్వరస్వామి..వారికి స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ పరాభవ నామ సంవత్సర వైశా ఖ మాస బహుళ ద్వాదశి అశ్విని నక్షత్రం 24వ తిరు నక్షత్ర వేడుక (స్వామి వారి పుట్టినరోజు)ను వేద పండితులు ఘనంగా నిర్వహించారు.ఉదయము గం: 5:00 లకు స్వామి వారికి మేలు కొలుపు..సుప్రభాత సేవతో ప్రారంభిం చారు.ఉదయం గం:5:30 నిమిషాలకు ఆరాధన,సేవాకాలం,మంగళ శాసనం,ఉదయం గం:10:00లకు విశ్వకేశనా రాధన పూజ..మంగళశాసనం,వాసుదేవ పుణ్యావచనం..రక్షాబంధనం..కలిశ ఆహాహనం..ఉదయం గం:10:30 ని మిషాలకు మూల మూర్తి ఉత్స వ ఆరంభన్నవనం,కలశములను వేద పండితులు నెత్తి మీద పెట్టుకొని మేళ తాళా లతో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చుట్టూ తిరిగి 108 కలిశాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం..స్వా మి వారి తిరునక్షత్ర పూజ కలిశాభిషేకం,మూలమంత్రం,ఉదయం గం:10:45 నిమిషాలకు స్వామివారి అశ్విని తి రు నక్షత్రపూజ..పాలు..పెరుగు..నెయ్యి..తేనే..పంచదార..పంచామృత అభిషేకాలు..సుగంధ ద్రవ్యాలతో..వివిధ ర కాల పండ్ల రసాలతో అశేష భక్తజన సందోహం మధ్య ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని స్వామి వారి శిలా రూపానికి వేద పండితులు నిర్వహించారు.ఉదయం గం:11:00 నిమిషాలకు స్వామి వారికి నూతన వస్త్ర సమర్పణ..అలంక రణ చేశారు.మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వ హించారు.ఉదయం గం:11:45 నిమిషాలకు మామిడి తోరణాలు మధ్య మంగళ వాయిద్యా..డప్పు వాయిద్యాలతో వేద పండి తుల మంత్రోచ్ఛరణాలు..భాజా భజంత్రీలు..నడుమ స్వస్తిశ్రీ చాంద్ర మానేనా శ్రీ పరాభవ నామ సంవత్స ర వైశాఖ మాస బహుళ ద్వాదశి అశ్వినీ నక్షత్రంన దశావ తార నారాయణ సహిత మూల మంత్ర హోమం కార్యక్ర మాన్ని వేద పండితులు నిర్వహించారు. విష్ణుసహస్రనామాలు..జపయోగం..మధ్యాహ్నం గం: 12:30 నిమిషాలకు మహా నివేద న..మంగళ శాసనం..శాత్తు మూర్తే..తీర్థ ప్రసాద గోష్టి..తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం గం:12:45 నిమిషాలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గం:1:00 లకు యజమాను లకు..భక్తులకు వేద ఆశీర్వచనం వేద పండితులు అందజేశారు.ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్ రెడ్డి..సతీమణి మొగిలి అనిత రెడ్డి దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు బహూకరించా రు.కనుల విందుగా జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు నక్షత్ర వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో దే వాలయం ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది.శ్రీవెంకటేశ్వర స్వామి వారికి..శ్రీ పద్మావతి అమ్మ వారికి..వీర భద్రుని స్వామి వారికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో దేవాలయం ప్రధాన వేద పం డితులు నల్లాని చక్రవర్తుల శ్రీనివాసచార్యులు,నల్లాని చక్రవర్తుల సత్యనారాయణ చార్యులు,తిరుమల సత్యనారా యణ చార్యులు,చిలకమర్రి కృష్ణమా చార్యులు,నల్లాని చక్రవర్తుల లక్ష్మణాచార్యులు,చిలకమర్రి భార్గవ చార్యులు, మరింగంటి రాఘవాచార్యులు,కొదమ సింహం రంగనాథ చార్యులు,నల్లాని చక్రవర్తుల సాయి రవి కిరణ్ చార్యులు, దేవాలయం నిర్వహణ అధికారి ఎ స్.వి.డి ప్రసాద్,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మె స్సార్ కన్స్ క్షన్స్ అధి నేత మొగిలి శ్రీనివాస్ రెడ్డి,అనిత రెడ్డి దంపతులు,అర్చక బృందం,భక్తులు,దేవాలయం కమిటీ సభ్యులు,దాతలు, దేవాలయం సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.







# ఈనెల 19న ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం.

## కె వేణుగోపాలచార్యులు.

*కారేపల్లి, మే15, ప్రభాతవార్త*

సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి మే 19 తేదీ ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఇటీవల వేలం నిర్వహించగా పాటదారులు రాకపోవడంతో19వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా వేలం పాటలు ఉంటాయని పేర్కొన్నారు.

# మూఢమితో ముహూర్తాలకు బ్రేక్.

**బుధవారంతో ముగిసిన ముహూర్తాలు.**

**ఇక జూన్ 19వ తేదీ నుంచి మళ్లీ మంచి రోజులు.**

*ఏన్కూరు,మే 15, ప్రభాతవార్త :*

గత కొద్ది నెలలుగా సందడిగా సాగుతున్న పెళ్లి భాజాలు తాత్కాలికంగా మోగడం ఆగిపోయాయి.ఖగోళ గమనంలో భాగంగా..ఈనెల 18వ తేదీ నుంచి..జూన్ 18వ తేదీ వరకు అధిక జ్యేష్ఠ మాసం(మోఢ్యమి..మూఢమి)ప్రారంభంకానుండటంతో వివాహాలు. .గృహప్రవేశాలు. .ఉపనయనాలు. .శంకుస్థాపనలు..వంటి శుభకార్యాలకు విరామం ప డింది.దీంతో బుధవారం మే 13వ తేదీ ఈ కాలానికి చివరి శుభముహూర్తంగా భావించిన కుటుంబాలు భారీ ఎత్తున వివాహాలు..ఇతర శుభకార్యాలను నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ మండ పాలు..ఫంక్షన్ హాళ్లు..దేవాలయాలు బుధవారం చివరి రోజు పెళ్లి సందడితో కళకళలాడాయి.గ్రామీణ ప్రాంతాలలో కాకుండా ఒకే రోజు పెద్ద సం ఖ్యలో వివాహాలు జరగడంతో పురోహితులు..క్యాటరింగ్ సేవలు..డెకరేషన్ సంస్థలు.. ఫోటోగ్రఫీ బృందాలకు విపరీ తమైన డిమాండ్ ఏర్పడింది.పూల మార్కెట్లు..బంగారు దుకాణాలు..వస్త్ర వ్యాపార కేం ద్రాలు కిటకిటాలాడగా ట్రా వెల్స్,మేకప్ సేవల బుకింగ్ లు కూడా గరిష్ట స్థాయికి చేరాయి.

**ఏమిటి ఈ మూఢమి?**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురుడు లేదా..శుక్రుడు సూర్యుడికి అత్యంత సమీపంలోకి వచ్చినప్పుడు వారి శుభ ప్రభా వం తగ్గుతుందని భావిస్తారు.ఈ పరిస్థితినే మోఢ్యమి..లేదా సాధారణంగా మూఢమిగా పిలుస్తారు.ఈ సమయం లో గ్రహాల నుంచి వచ్చే శుభ కిరణాలు భూమిపై ప్రభావం చూపవని,అందువల్ల కొత్త కార్యక్రమాలు ప్రారంభించడం శుభప్రదం కాదని పండితులు చెబుతున్నారు.ఈసారి అధిక జ్యేష్ఠ మాసం రావడం వలన ఈ ప్రభావము మరింత కాలం కొనసాగనుంది.అందుకే వివాహాలు, గృహప్రవేశాలు,ఉపనయనాలు వంటి శుభకార్యాలను ఈ కాలంలో ని ర్వహించడం నివారించాలని సిద్ధాంతాలు సూచిస్తున్నారు.

**ఆర్థిక చక్రంపై మూఢమి దెబ్బ.**

శుభకార్యాలకు బ్రేక్ పడటంతో కేవలం పెళ్లి కుమారుడు..పెళ్లికూతురు వీళ్లే కాకుండా దీనిపై ఆధారపడి జీవించే వే లాదిమంది ఉపాధిపై కూడా ప్రభావము పడనుంది.ప్రధానంగా పురోహితం చేసే పురోహితులు..కళ్యాణ మండపా ల నిర్వాహకులు..డెకరేషన్ చేసేవారు..షామియానా పందిళ్లు..వేసేవారు తీవ్రంగా ప్రభావితం కానున్నారు.అలాగే వాయిద్య కళాకారులు,క్యాటరింగ్ వ్యాపారులు,లైటింగ్ మరియు ఫోటోగ్రాఫర్ రంగాలకు చెందిన వారికి కొన్ని రోజు లు పాటు పని ఉండదు.ఫిబ్రవరి నుంచి తీరిక లేకుండా గడిపిన ఈ రంగాల వారంతా ఇప్పుడు ఒక సుదీర్ఘ విరామా న్ని ఎదుర్కోక తప్పదు.

**వ్యాపార రంగాలపై ప్రభావం.**

మూఢమి కారణంగా వచ్చే కొన్ని రోజులు పాటు పెళ్లిళ్లు తగ్గిపోవడంతో బంగారం..దుస్తులు..ఫంక్షన్ హాల్లు..క్యాట రింగ్..డెకరేషన్ రంగాల వ్యాపారం కొంత మందగించే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.అ యితే జూన్..ద్వితీయార్థం నుంచి మళ్లీ భారీగా బుకింగులు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.తెలుగు సంప్ర దా యాలలో శుభ ముహూర్తాలకు ఉన్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమవుతుండగా..బుధవారంతో పెళ్లి ముహూ ర్తాలు ముగియడంతో ఇక నెల రోజులకు పైగా శుభకార్యాలు నిలిచిపోనున్నాయి.

**జూన్ 19వ తేదీ నుండి పెళ్లి ముహూర్తాలు.**

విరామం అనంతరం జూన్ 19వ తేదీ నుంచి తిరిగి శుభ ముహూర్తాలు ప్రారంభ కానున్నాయి.జూన్ నెలలో 19, 2, 0,21,24,25,26,27,28 తేదీలు అనుకూలంగా ఉన్నాయి.జూలైలో 1 తేదీ నుంచి 5 తేదీ వరకు..8,9 తేదీలలో ము హూర్తాలు ఉన్నాయి.ఆగస్టు నెలలో 16వ తేదీ నుంచి వరుసగా నెలాఖరు వరకు..సెప్టెంబర్ మొదటి వారంలో కొ న్ని ముహూర్తాలు కనిపిస్తున్నాయి.అక్టోబర్ 11వ తేదీ నుంచి మళ్లీ ముహూర్తాలు ఊపందుకొని,డిసెంబర్ 31 వ తే దీ వరకు ఈ ఏడాదిలో అనేక శుభ ఘడియలు ఉన్నట్లు పంచాంగ కర్తలు చెబుతున్నారు.మొత్తానికి,వచ్చే నెల రో జులకు పైగా పెళ్లి సందడి లేకపోయినా,జూన్ రెండో వారం నుంచి మళ్లీ తెలుగు ఇళ్లలో మంగళ వాయిద్యాలు మా రు మోగనున్నాయి.



## హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియామకం

**ఘన సన్మానించిన తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్ వారి బృందం**

**మే 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**



హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. శుక్రవారం హనుమకొండ నగరంలోని శ్రీ వారాహి బాంకెట్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం హనంకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బొదిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్రీడాకారుడిగా ఉండటంతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే క్రీడారంగంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. హనుమకొండ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ బాధ్యతలు తనకు అప్పగించిన తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై విశ్వాసం ఉంచి ఆదరించిన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడా సంఘాల నాయకులు మరియు వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాసం యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి దుబాయ్ సంతోష్ కుమార్, సంఘాల ప్రతినిధులు నాయకపు నాగరాజు, విష్ణువర్ధన్, వల్లెం సుధాకర్, సంపత్, రాజు రామకృష్ణ, దాసారపు సారయ్య, పరిపూర్ణాచారి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు పై సుధీర్ నిరాధార ఆరోపణలు

**కొత్తగూడ, మే15, ప్రభాత వార్త**

ఆదివాసీ జాతి కోసం పాటుపడే నాయకుడు దాట్ల నాగేశ్వరరావు పై కొత్తపెల్లికి చెందిన సుధీర్ కుటుంబం నిరాధారణ ఆరోపణలు చేయడం సరైనది కాదని ఆ గ్రామస్తులు పలువురు ఖండించారు. సుమారు 30 ఏళ్ల క్రితం పోడు భూముల వివాదం అప్పటి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిందని, గతంలో పెద్ద మనుషుల సమక్షంలో



తండావాసులకు 40 ఎకరాలు, కొత్తపల్లి గిరిజనులకు 30 ఎకరాలుగా పంచగా గ్రామానికి చెందిన మోకాళ్ల సుధీర్ ఇది తమ భూమి అంటూ గొడవకు దిగడంపై గ్రామస్థులు మండ ిపడుతున్నారు. సుధీర్ పేదవాడని సంఘ నాయకులు పెద్ద మనసుతో అతనికి 4 ఎకరాలు ఇచ్చినా తృప్తి చెందకుండా ఇప్పుడు ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఒక తుడుం దెబ్బ నాయకుడి అండతో గ్రామ ప్రజలపై గొడవలకు దిగుతున్నాడన్నారు. సంఘ నాయకుల మధ్య ఉన్న విభేదాలను ఈ భూమిపై రుద్దాలని చూస్తున్నారని ఇప్పటికైనా సుధీర్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండాలి అని కొత్తపల్లి గ్రామస్తులు అన్నారు.

## ఇనుగుర్తిలో ప్రశాంతంగా ఇంటర్ గురుకుల ప్రవేశ పరీక్ష

**పరీక్షకు 422 మంది హాజరు, 58 మంది గైర్హాజరు**

**ఇనుగుర్తి, మే 15, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రం ప్రధాన పర్యవేక్షకురాలు, ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఈ కేంద్రంలో మొత్తం 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 422 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మిగిలిన 58 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం 480 మందికి గాను 422 మంది పరీక్షలకు హాజరుకాగా, 87.9 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని తరగతి గదులను కేటాయించి, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.

## వి హనుమంతరావు ను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సలహాదారుడిగా నూతనంగా నియమించబడిన వి హనుమంతరావు ను హైదరాబాద్ సచివాలయంలోని వారి కార్యాలయంలో కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పి ఏ సి ఎస్ అధ్యక్షులు,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీర



భద్రం,మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్,జిల్లా నాయకులు ధనియాకుల హనుమంతరావు,ఏపూరి మహేందర్ కుమార్,తోటకూరి శివయ్య,జి.గబ్రు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు తది తరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని నమ్ముకునిపార్టీ సిద్ధాంతాలకు పనిచేసే వారికి, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి విలువలతో కూడిన రాజకీయ నిస్వార్థ సేవలు చేసే వారికి రాజకీయ పదవులు తప్పకుండా వస్తాయని,అంతేగాని చెట్ల పేరు చెప్పు కొని కాయలమ్ముకునే నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని హనుమంతరా వు వ్యాఖ్యానించారని ఈ సందర్భంగా జిల్లా నాయకులు తెలిపారు.

## పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది

**సెల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలు ఎక్కువగా వినియోగిస్తే చదువుపై ప్రతికూల ప్రభావం**

**కామేపల్లి ఎంఈఓ జి.వెంకట్, ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల్లో శుక్రవా రం "లైబ్రరీ డే"నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రతి పాఠశాలలో గ్రంథాలయ దినో త్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరి గింది. అదేవిధంగా పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన లైబ్రరీ డే కార్యక్రమంలో ఎంఈఓ జి.వెంకట్, ఏవో బి.తారా దేవి,వార్డ్ స భ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లవచ్చని, పుస్తక పఠనం విద్యార్థుల జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని అభివృ ద్ధి చేస్తుందని తెలియజేశారు. సెల్ ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాల అధిక విని యోగం వల్ల విద్యార్థుల చదువుపై ప్రతి కూల ప్రభావం పడుతుందని, సమయా న్ని వృథా చేయకుండా పుస్తకాల పట్ల మక్కువ పెంచుకోవడం చాలా అవసరమ ని వివరించారు. గోవింద్రాల కాంప్లెక్స్ ఉపా ధ్యాయులు, పొన్నెకల్ ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు వి ద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత ను తెలియజేస్తూ,మంచి భవిష్యత్తు కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అదే విధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, గ్రామ నాయకు లు అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు,పాఠశాల ఎన్రోల్మెంట్ పెంపొందించడంలో భాగస్వామ్యం కావ లసిందిగా కోరారు.



## సమ్మర్ క్యాంప్ లను సమర్ధవంతంగా వినియోగించుకోండి

**జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారిప్రభాకర్ రెడ్డి**

**కారేపల్లి మే 15 ప్రభాతవార్త**

సమ్మర్ క్యాంప్ లను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా అకాడమిక్ మానేటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,మే నెల 11వ తేదీ నుండి 17 వరకు ప్రత్యేకంగా జరుగుతున్న విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయం దినోత్సవాలను




అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న కారేపల్లి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. క్యాంపు నందు 96 మంది చిన్నారులు ఆటపాటల ద్వారా ఆహ్లాధకమైన వాతావరణంలో గడుపుతున్న దాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు ఒక క్రమశిక్షణతో గ్రంథాలయంలో కూర్చొని వివిధ కథలు, బొమ్మల కథల పుస్తకాలను ఆసక్తిగా చదవటాన్ని ఆయన గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపుస్తకం హస్త భూషణం అని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకము కొనుక్కో పెద్దల మాటను ఉదాహరణగా చెప్పారు. గ్రంథాలయాలు హార్ట్ ఆఫ్ నాలెడ్జిగా ఉండి మనం ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో తోడ్పడుతాయని సూచించారు. క్రీడలు మరియు లిటరరీ కృత్యాలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయని తద్వారా బాల బాలికలు తమ వ్యక్తిత్వ వికాసాభి వృద్ధిలో ఇవి చాలా కీలకపాత్ర పోషిస్తాయనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయరాజు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ మతెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించిన కామేపల్లి ఏవో తారా దేవి

**ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి**

**ప్రభుత్వాలు అందించే పథకాలను పొందాలని పిలుపు**

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలోని పొన్నెకల్లు, ము చ్చర్ల,మద్దులపల్లి ,కొత్త లింగాల,కొమ్మినే పల్లి క్లస్టర్ లలో వ్యవసాయ విస్తరణ అధి కారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి శుక్రవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా వ్యవసాయ వి స్తరణ అధికారులకు ఆన్లైన్ నమోదు ప్రక్రి యను వేగవంతంగా పూర్తి చేయాలని కో రారు. ఇంకా మండలంలో ఫార్మర్ రిజిస్ట్రీ కాకుండా మిగిలిపోయిన రైతులు ఆయా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రీ వలన కలిగే ఉప యోగాలను రైతులకు వివరించి చైతన్య పరిచారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అం దించే పథకాలు లబ్ధి పొందాలంటే " ఫా ర్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో )లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసు కోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకా లు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర ణ అధికారులు జి.ఉష,బి.జగదీశ్వర్, జి. దీపక్ రెడ్డి, బి.భాస్కర్,రైతులు బానోతు మంగు, బానోతు వీరు, భూక్య మంగీలా ల్,భూక్య కృష్ణ ,జరపల రామదాస్,గు గులోతు ప్రభాకర్ పాల్గొన్నా రు.

